WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
సోమవారం, 28 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 119
పేజీలు: 08 | వెల: రూ.2:00



## తెలంగాణ కొత్త సీఎస్ రామకృష్ణారావు

ఈనెల 30న సీఎస్ శాంతి కుమారి పదవి విరమణ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. తెలంగాణ ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఏప్రిల్ 30వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. దాంతో గత కొన్ని రోజుల నుంచి

మిగతా 2 లో..



## స్మితా సబర్వాల్‌కు షాకిచ్చిన ప్రభుత్వం

ఐఏఎస్‌ల బదిలీలో లూప్ లైన్‌లో పెట్టిన ప్రభుత్వం

రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌కు రేవంత్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఐఏఎస్‌ల తాజా బదిలీలో ఆమెను లూప్ లైన్‌లో పెట్టింది. ప్రస్తుతం రాష్ట్ర పర్యటక సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఆమెను ఆ పోస్ట్ నుంచి తప్పించింది. రాష్ట్ర పర్యటక సాంస్కృతిక శాఖను జయేష్ రంజన్‌కు

మిగతా 2 లో..





కాంగ్రెస్ నయవంచక ప్రభుత్వమని గులాబీ అధినేత కేసీఆర్ విమర్శించారు. 'విద్యుత్ సరఫరా, రైతుబంధు, ధాన్యం కొనుగోళ్లు, భూముల ధరలు పెంచడంలో ఫెయిల్. మరి దేనిలో పాస్? అని కేసీఆర్ ప్రశ్నించారు. 'అబద్ధపు వాగ్దానాలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం.. 20-30 శాతం కమీషన్లు తీసుకోవడమే కాంగ్రెస్ పని', - కేసీఆర్

## తెలంగాణకు విలన్ నెంబర్ 1
# కాంగ్రెస్ పార్టీ

### రాష్ట్ర సాధనకు నేను ఒక్కడిగా మొదలయ్యా
### కన్నతల్లి, పుట్టిన ఊరు మనకు స్వర్గం లాంటిది

- ప్రజల ఆశీర్వాదంతో అద్భుతమైన తెలంగాణ
- పార్టీ పదవుల త్యాగాలతో పుట్టింది బీఆర్ఎస్
- పదవుల కోసం పెదవులు మూసిన పలువురు
- తులం బంగారం, రూ.4 వేల పింఛన్ ఎక్కడ?
- కాంగ్రెస్ హామీల అమలుపై కేసీఆర్ ప్రశ్నల వర్షం
- పదేళ్ల అభివృద్ధిని ఏడాదిలో నాశనం చేసిన కాంగ్రెస్
- వరంగల్ దేవాదుల పూర్తి చేశాం
- ధగధగలాడే తెలంగాణను చేశా
- ఇప్పటి నుంచి నేను బయటికి వస్తా
- అందరి తరపున నేను పోరాడుతా
- మూడేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాం
- మిషన్ కాకతీయతో చెరువుల నిండా నీళ్లు
- పంజాబ్ ను తలదన్నేలా పంటలు పండించాం
- రజతోత్సవ సభలో పార్టీ అధినేత కేసీఆర్
- ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ
- ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టిన కేసీఆర్
- ధూంధాంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ..
- తెలంగాణ నినాదాలతో హోరెత్తిన ప్రాంగణం

'తెలంగాణ రాష్ట్ర సాధనకు నేను ఒక్కడిగా మొదలయ్యా. 25 ఏళ్ల కిందట ఈ గూలాబీ జెండా రాష్ట్రంలో ఎగిరింది. కన్నతల్లి, పుట్టిన ఊరు మనకు స్వర్గం లాంటిదని' మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో ఆదివారం (ఏప్రిల్ 27న) నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభలో పార్టీ అధినేత కేసీఆర్ మాట్లాడుతూ.. 'మనల్ని అవమానించారు, ఎగతాళి చేశారు. కానీ ఈ గులాబీ జెండా వందలాది మంది బలిదానాలు, ఎందరో త్యాగాలతో మన లక్ష్యమైన రాష్ట్రం సాధించుకున్నాం. రాష్ట్రాని సాధించుకున్నాక ప్రజల ఆశీర్వాదంతో అద్భుతమైన తెలంగాణను తీర్చిదిద్దాం. నేడు బీఆర్ఎస్ రజతోత్సవ సభను వరంగల్ వేదికగా ఎల్కతుర్తిలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. వరంగల్ గడ్డకు ప్రత్యేకత ఉంది. రాణి రుద్రమదేవి ఏలిన గడ్డ, సమ్మక్క సారక్క నడయాడిన నేల, బమ్మెర పోతన కవితలు రాసిగ గడ్డ. అమరవీరులకు నివాళి అర్పిస్తున్నారు. 1969లో మూగబోయిన తెలంగాణ నినాదాన్ని మన గులాబీ జెండా మళ్లీ పైకెత్తింది. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశీర్వాదంతో జలదృశ్యంలో బీఆర్ఎస్ పార్టీ పుట్టింది. ఈ పార్టీ పదవుల త్యాగాలతో పుట్టింది. ఉద్యమం నుంచి వెనక్కి మళ్లితే, ఉద్యమ జెండా దించినా నన్ను రాళ్లతో కొట్టి చంపండి అని చెప్పా. ఆపై పంచాయతీ ఎన్నికల్లో, సిద్దిపేట ఎన్నికల్లో నన్ను గెలిపించారు. దశాబ్దాలుగా కృష్ణా, గోదావరి నీళ్ల కోసం ఎంతో పోరాటం చేశాం. ఆనాడు కాంగ్రెస్, టీడీపీ నేతలు పదవుల కోసం పెదవులు మూశారు. తెలంగాణ కోసం అవసరమైన ప్రతి సందర్భంలో పదవులకు రాజీనామా చేసింది

మిగతా 3 లో..

## కేసీఆర్ మనసు విషంతో
# నిండింది

- కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరించారు
- రాష్ట్ర అప్పులకు కారణం గత బీఆర్ఎస్సే
- కేసీఆర్‌పై మంత్రులు తీవ్ర విమర్శలు



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ రజతోత్సవ సభలో చేసిన ప్రసంగంపై రాష్ట్ర మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయిందని, ఆయన ప్రసంగంలో కాంగ్రెస్‌ను విలన్‌గా చూపించడం తప్ప మరేమీ లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి పొంగులేటి నేడు హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు.కేసీఆర్ ప్రసంగంలో మంచి సలహాలు, సూచనలు ఉంటాయని ఆశించామని, కానీ కడుపంతా విషం నింపుకొని మాట్లాడటం బాధ కలిగించిందని పొంగులేటి అన్నారు. "తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరిస్తారా? రెండుసార్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని ఎలా కొల్లగొట్టారో ప్రజలు గమనించారు. గత సీఎం పాలన వల్లే ధనిక రాష్ట్రం అప్పుల పాలైంది. అయినా మేము ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం" అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జరిగిన ఐదారు అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ కేవలం రెండుసార్లే హాజరయ్యారని, అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా వెళ్లలేదని విమర్శించారు. "కేసీఆర్ దొరలా పరిపాలిస్తే, మా ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు అందుబాటులో ఉంది. కాంగ్రెస్ అందిస్తున్న మంచి పాలనను తట్టుకోలేకే కేసీఆర్ విషం కక్కుతున్నారు" అని పొంగులేటి మండిపడ్డారు.గతంలో వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్, తానే 150 ఎకరాల్లో వరి పండించారని, ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం

మిగతా 2 లో..

### సివిల్ సర్వీసెస్ తుది ఫలితాల్లో ఎస్సీ స్టడీ సర్కిల్ అభ్యర్థుల ప్రతిభ

రాష్ట్రంలోని పలు చోట్ల ఏర్పాటు చేసిన ఎస్సీ, బీసీ స్టడీ సర్కిల్‌లలో యేటా పోటీ పరీక్షలకు ఉచితంగా నిరుద్యోగ యువతకు శిక్షణ ఇస్తుంటారన్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా విడుదలైన సివిల్ సర్వీసెస్ తుది ఫలితాల్లో ఫలితాల్లో ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందిన ఇద్దరు అభ్యర్థులు ప్రతిభ

మిగతా 2 లో..

## మూల్యం చెల్లించుకోక
# తప్పదు

### పహల్గాం ఉగ్రదాడి కారకులకు ప్రధాని వార్నింగ్




పహల్గాం ఉగ్రదాడి బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. 26 మంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకున్నవారందరూ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఉగ్రదాడి తనను ఎంతగానో కలచివేసిందని, ప్రతి భారతీయుడు కోపంతో రగిలిపోతున్నాడని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం ఆకాశవాణిలో ప్రసారమయ్యే మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ, ఈ మేరకు పహల్గాం ఉగ్రదాడి బాధితులకు భరోసా ఇచ్చారు. దేశంలో ఎన్నో మతాలు, కులాలు, భాషలు ఉన్నప్పటికీ, ప్రజలంతా బాధితులకు అండగా నిలిచారని, ఇదే భారత్‌లో ఉన్న గొప్పదనమని కీర్తించారు. పహల్గాంలో జరిగిన దాడి ఉగ్రవాదుల నిరాశను, వారి పిరికితనాన్ని చాటుతోంది. ఇలాంటి

మిగతా 2 లో..

### పహల్గాం ఉగ్రవాద దాడి కేసు ఎన్ఐఏ చేతికి

హోంశాఖ కీలక ఆదేశాలు జారీ

జమ్మూ-కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించిన ఘటనకు సంబంధించి జాతీయ దర్యాప్తు సంస్థ దర్యాప్తు చేస్తుంది. పహల్గాం దాడి తర్వాత నుంచీచి ఎన్ఐఏ బృందాలు ఘటనా స్థలంలో ఉన్నాయి, దీనిలో ఫోరెన్సిక్ బృందం, దర్యాప్తు బృందం ఉంది. భారత ప్రభుత్వం హోంమంత్రిత్వ శాఖ నుంచి ఆదేశాలు జారీ అయిన తర్వాత అధికారికంగా ఎన్ఐఏ ఈ కేసు టేకప్ చేసింది. ఇప్పుడు ఈ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తుంది. జమ్మూ కశ్మీర్ పోలీసులు సహా ఇతర సంస్థలు ఎన్ఐఏకి



# తీవ్రమైన ఎండలు

### పలు జిల్లకు ఆరెంజ్ అలర్ట్ జారీ
### రానున్న 5 రోజులు అప్రమత్తంగా ఉండాల్సిందే

ఏపీ, తెలంగాణలో ఎండలు భగ్గుమంటున్నాయి. పగటి ఉష్ణోగ్రత భారీగా పెరుగుతోంది. రెండు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రత 44-45 డిగ్రీల వరకు ఉంటోంది. రానున్న5 రోజుల్లో ఎండలు మరింత పెరగనున్నాయని ఐఎండీ హెచ్చరించింది. ముఖ్యంగా తెలంగాణలోని పదహారు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది. దాదాపు వారం పదిరోజుల క్రితం అకాల వర్షాలతో చల్లబడిన వాతావరణం తిరిగి వేడెక్కుతోంది. రెండు రాష్ట్రాల్లో ఎండలు క్రమంగా పెరుగుతున్నాయి. మే నెల రాకముందే పగటి ఉష్ణోగ్రత 44-45 డిగ్రీలకు చేరుకుంటోంది. రానున్న రోజుల్లో ఎండలు మరింతగా పెరగనున్నాయి. ముఖ్యంగా తెలంగాణలోని 16 జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్

మిగతా 2 లో..



# సంపాదకీయం

## పాక్ నడ్డివిరిచేలా ఉండాలి

భారత్‌లో ఉగ్రదాడులు జరినప్పుడల్లా పాక్ బుకాయింపులతో కాలక్షేపం చేస్తుంది. తనకు సంబంధం లేదని చెబుతుంది. ఉగ్రవాదులకు మాదేశంలో స్థానం లేదని చెప్పడం కూడా అలవాటు చేసుకుంది. ముంబై ఉగ్రదాడుల సమయంలోనూ ఇదే చెప్పింది. అలాగే అజ్మల్ కసబ్ గురించి వివరాలు చెప్పినా కసబ్ మా దేశస్థుడు కాదని బొంకింది. చివరకు కసబ్ పుట్టుపూర్వోత్తరాలు బయటపడ్డాక కూడా అదే పాట పడింది. ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడితో తమకు సంబంధం లేదని పేర్కొంది. మరి ఢిల్లీలోని పాక్ రాయబాబరి కార్యాలయంలో కేక్ సంబరాలపై ఆ దేశం స్పందించాల్సి ఉంది. ముష్కరులకు పాక్ పూర్తి మద్దతు ఇస్తోందన్న వాదనకు కేక్ వ్యవహారం పక్కా రుజువుగా నిలిచింది. ఇవన్నీ మరచిపోయి బలూచిస్థాన్ ఘటనలను భారత్‌కు అంటగట్టే ప్రయత్నం చేసి చేతులు కాల్చుకుంది. మనం టెర్రరిస్టుల జాబితా సమర్పించినా, వారు పాక్‌లో తిష్టవేసుకుని వున్నా వారిని మాత్రం అప్పగించడం లేదు. హఫీజ్ సయీద్ లాంటి ఉగ్రవాదులను దాచిపెడుతోంది. వారికి పాలుపోసి పెంచుతోంది. ఇదంతా ఒక ఎత్తయితే దాడి తరవాత పాక్ నాయకులు చేస్తున్న ప్రకటనలు ఆ దేశ కుత్సితాన్ని బయటపెడుతున్నాయి. దాడులను ఏనాడు పాక్ ఖండించడం లేదు. ఆధారాలు చూపితే చర్యలు తీసుకోవడం లేదు. సరికదా తాజాగా కూడా పాక్ నేతల ప్రకటనలు ఉగ్రవాదులకు ఊతమించ్చేలా, పాక్ అండదండలతో వ్యవహారం నడిచినట్లుగా కనిపిస్తోంది. నిజానికి మత ప్రాతిపదికన భారత్‌ను చీల్చుకుని ఏర్పడ్డ పాక్ పాలకులు ఏనాడూ నిజాయితీగా లేరు. భారత్‌ను వర్గశతృవుగా చూపించి పబ్బం గడుపుకోవడం, కాశ్మీర్ బూచి చూపి ప్రజలను వశపర్చుకోవడం తప్ప..ఆ దేశం సర్వ నాశనం అయినా వారికి పట్టింపు లేదు. ఇదంతా నాటి భాతర పాలకులు చేసిన దుర్మార్గపు రాజకీయ క్రీనీడ కారణంగా మనకు సంక్రమించిన రావణకాష్టంగా చెప్పుకోవాలి. దీనికి ఎక్కడో ఓ చోట మందు పెట్టాలి. వ్రణం తీవ్రమయితే కాలు తీసేయాల్సిందే. పాక్ కాల్లూచేతులు విరిచేందుకు వెనకాడరాదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడ్డ టెర్రరిస్టుల విషయంలో దాయాది పాక్ దేశ అసలు రంగు ఇప్పుడు బయటపడింది. బయటకు మాత్రం పహల్గాం టెర్రరిస్ట్ దాడితో మాకు సంబంధం లేదని సుద్దాపూస మాటలు మాట్లాడి.. దాడిని ఖండించింది. కానీ పాక్ ఉప ప్రధాని వ్యాఖ్యలతో వారి నిజస్వరూపం బట్టబయలైంది. 28 మంది అమాయక ప్రజలను అత్యంత కిరాతకంగా ఊచకోత కోసిన నరరూప రాక్షసులను పాక్ డిప్యూటీ పీఎం ఇషాక్ దార్ స్వాతంత్ర్య సమరయోధులతో పోల్చాడు. ఆయన వ్యాఖ్యలతో పాక్ వక్రబుద్ధి ప్రపంచదేశాల ముందు మరోసారి తేటతెల్లమైంది. పహల్గాం ఘటనపై ఇషాక్ దార్ ఇస్లామాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ జిల్లాలో దాడులు చేసిన వారు స్వాతంత్ర్య సమరయోధులు అని అభివర్ణించారు. భారత్ సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దు చేయడంపైన కూడా తనకు తోచిన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్‌లో 240 మిలియన్ల మందికి సింధు నది నీరు అవసరం. మీరు ఆ ఒప్పందాన్ని ఆపలేరు. ఒకవేళ ఇండస్ ట్రీటీ- రద్దు చేస్తే అది యుద్ధ చర్యకు సమానం అని హెచ్చరించారు.ఆ దేశం కూడా అదే విధమైన ప్రతిచర్యను ఎదుర్కొంటుందని అన్నారు. 28 మందిని మానవత్వం లేకుండా మట్టుబెట్టిన ఉగ్రవాదులను పాక్ ప్రధాని ఏకంగా స్వాతంత్ర సమరయోధులతో పోల్చడంపై భారత ప్రజలు భగ్గుమంటున్నారు. ఇదే పాక్ అసలైన బుద్ధి అని విమర్శిస్తు న్నారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది అనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. పర్యాటకులను మతం ఆధారంగా పరిశీలించి, అడిగి మరీ ఉగ్రమూకలు విచక్షణరహితంగా కాల్పులు జరిపాయి.ముష్కరుల పాశవిక దాడిలో 26మంది అమాయక ప్రజలు మృతి చెందగా.. మరికొందరు పర్యాటకులు బుల్లెట్ గాయాలకు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో పహల్గాంలో దాడికి పాల్పడిన ముష్కరుల కోసం భారత దళాలు జమ్మూ కాశ్మీర్‌ను అణువణువునా శోధిస్తున్నారు. అందరూ నిరాయుధులు.. సామాన్యులు..తమను విడిచిపెట్టాలని బతిమలాడినా ఉగ్రమూకలు పట్టించుకోలేదు. తలకు తూపాకీ గురిపెట్టి అత్యంత కర్కశంగా వారిని కడతేర్చారంటే ఎంతటి మత దురహంకారులో అర్థం చేసుకోవాలి. . కశ్మీర్‌లోని బైసరన్ లోయలో జరిగిన ఈ దాడి వెనక లష్కరే తయ్యిబా చీఫ్ హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు తాజాగా వెలుగులోకి వచ్చింది. సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు సైఫుల్లా..ఉగ్రమూకలను అమాయకుల మీద ఊసిగొల్పారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎల్‌ఈటీకి అనుబంధంగా ఉన్న కరుడుగట్టిక ఉగ్రవాదుల బృందం బైసరన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను మట్టుపెట్టింది. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఈ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. వీరికి స్థానిక మిలిటెంట్లు తోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు మరికొందరు పని చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. పాక్ ప్రభుత్వ మద్దతుతో హాఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సహాయపడి ఉండొచ్చని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎప్పుడైనా టెర్రరిస్టులు పాక్ నుంచే వస్తుంటారు. పాక్ నుంచే శిక్షణ పొందుతారు. పాక్ వారిని ఉసిగొల్పుతుంది. కనుక మనం తీసుకునే చర్యలు ప్రపంచం కూడా హర్షించేలా.. పాక్ నడ్డివిరిచేలా ఉండాలి. పాక్ ఇక జన్మలో కోలుకోకుండా చేయాలి. దెబ్బకొడితే జీవితాతంతం మరచిపోకుండా చేయాలి. అప్పుడే మనకు ఈ ఉగ్రదాడుల బెడద ఉండదు. అయితే ఎంతసేపు ఎవరు దాడిచేస్తారో అన్న అప్రమత్తతో పాటు ఉగ్రవాదుల ఏరివేతలో ఇజ్రాయిల్ సహకారం తీసుకుంటే మంచిది.

## సివిల్ సర్వీసెస్ తుది ఫలితాల్లో ఎస్సీ స్టడీ సర్కిల్ అభ్యర్థుల ప్రతిభ

మొదటిపేజీ తరువాయి..

చాటారు. ఈ మేరకు ఎస్సీ సంక్షేమ శాఖ కమిషనర్ క్షితిజ ఓ ప్రకటనలో తెలిపారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్‌లో గోకమల్ల ఆంజనేయులుకు 934 ర్యాంకు, రాంటెంకి సుధాకర్ 949వ ర్యాంకులు పొందారు. వీరు ఐఆర్ఎస్ పొందే అవకాశాలు ఉన్నాయని ఆమె తెలిపారు. ఎస్సీ స్టడీ సెంటర్‌లో శిక్షణ పొందిన అభ్యర్థుల్లో 27 మంది సివిల్స్ ప్రిలిమినరీలో అర్హత సాధించి ప్రధాన పరీక్షలు రాయగా, వారిలో ముగ్గురు ఇంటర్వ్యూకి ఎంపికయ్యారు. వీరిలో ఇద్దరు పోస్టులు సాధించారు.ఇక ఇటీవల టీజీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్ 1 ఫలితాల్లో శిక్షణ పొందిన వారిలో 35 నుంచి 40 మంది పోస్టులకు ఎంపికయ్యే అవకాశాలున్నాయి. వారిలో బి వనజ 38వ ర్యాంకు, మేరీగోల్డ్ 56వ ర్యాంకు, ఎం.రవితేజ 66వ ర్యాంకు, కిషన్‌పటేల్ 72వ ర్యాంకు, ఇ.రాకేష్ 78వ ర్యాంకు, బి.శ్రావణ్ 84వ ర్యాంకుల్లో మెరిశారని కమిషనర్ క్షితిజ తెలిపారు.ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (ఐటీఈపీ-2025) ప్రవేశాలకు సంబంధించి 2025-26 విద్యా సంవత్సరానికి నేషనల్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్-2025 ఏప్రిల్ 29వ తేదీన నిర్వహించనున్నారు.
తాజాగా ఈ పరీక్ష హాల్‌టికెట్స్‌ను ఎన్‌టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) విడుదల చేసింది. ఈ మేరకు అడ్మిట్ కార్డ్సను వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి అధికారిక వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. యూనివర్సిటీలు, ప్రభుత్వ కాలేజీలు, ఐఐటీలు, ఎన్ఐటీలు, ఆర్ఐఈల్లో ఏప్రిల్ 29న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు.

# కేసీఆర్ మనసు విషంతో నిండింది



మొదటిపేజీ తరువాయి..

కాంట్రాక్టర్లకు రూ.82 వేల కోట్లు బకాయిలు పెట్టిందని, సర్పంచులకు తమ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని కేసీఆర్ అనడం హాస్యాస్పదమని, తమ ప్రభుత్వం వచ్చాక ఇంకా సర్పంచ్ ఎన్నికలే జరగలేదని, వారు ఒక్క రూపాయి పని కూడా చేయలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సభకు ఆటంకాలు సృష్టించామన్న ఆరోపణలను ఖండించారు. తాము అడ్డుకుంటే సభ జరిగేదా అని ప్రశ్నించారు. యూనివర్సిటీ ఆస్తులు అమ్ముతున్నామన్న ఆరోపణల్లో నిజం లేదని, ధరణి పోర్టల్ లో జరిగిన కుంభకోణాల గురించి, ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం గురించి కేసీఆర్ ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విఫలమైందని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇచ్చినా దాని గురించి ప్రస్తావించకపోవడం విడ్డూరమన్నారు. ఏ అంశంపైనైనా అసెంబ్లీలో చర్చకు సిద్ధమని, కేసీఆర్ తేదీ చెప్పాలని సవాల్ విసిరారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని బీసీ నేతకు ఇవ్వాలని, దళితుడికి కనీసం ప్రతిపక్ష నేత హోదా అయినా ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ పగటి కలలు కంటున్నారని, మళ్లీ సీఎం అవుతాననే భ్రమలో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని పొంగులేటి అన్నారు. ప్రజలు ఓడించినా కేసీఆర్‌లో గర్వం ఇంకా తగ్గలేదని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. పార్టీ వేదికపై కేసీఆర్ తప్ప మరెవరూ మాట్లాడకపోవడం ఆయన నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. భారాస నేతలు నిజాయితీపరులైతే పార్టీ ఖాతాలో వేల కోట్లు ఎలా ఉన్నాయని ప్రశ్నించారు. కేసీఆర్ అవకాశవాదిలా మాట్లాడారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని గతంలో అన్న కేసీఆర్, ఇవాళ ఆమెను విలన్‌గా చిత్రీకరించడం అవకాశవాదమని అన్నారు. అధికారం పోయిందనే అక్కసుతోనే కేసీఆర్ మాట్లాడుతున్నారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. అధికారం పోయాక కుటుంబంలో వస్తున్న చీలికలపైనే కేసీఆర్ బాధపడుతున్నారు తప్ప ప్రజల గురించి కాదని అన్నారు. తమ ప్రభుత్వం 15 నెలల్లో 59 వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే అవమానిస్తున్నారని, గతంలో పోలీసు వ్యవస్థను కేసీఆర్ అంత దారుణంగా ఎవరూ వాడుకోలేదని ఆరోపించారు.

# మూల్యం చెల్లించుకోక తప్పదు



మొదటిపేజీ తరువాయి..

సమయంలో కశ్మీర్‌లో తిరిగి శాంతి నెలకొనటం, పాఠశాలలు, కళాశాలల్లో చైతన్యం, నిర్మాణ పనుల్లో వేగం, ప్రజాస్వామ్యం బలోపేతం, పర్యాటకుల సంఖ్య రికార్డ్ స్థాయిలో పెరగటం, ప్రజల ఆదాయం పెరగటం, యువతకు నూతన అవకాశాలు పెరగటం దేశం, జమ్ముకశ్మీర్ శత్రువులకు మింగుడు పడలేదు. ఉగ్రవాదులు, వారిని వెనకుండి నడిపించేవారు కశ్మీర్ మళ్లీ నాశనం కావాలనుకున్నారు. అందుకే ఇంతపెద్ద కుట్ర పన్నారు. బాధిత కుటుంబాలకు నేను మరోసారి భరోసా ఇస్తున్నాను. వారికి న్యాయం లభిస్తుంది. న్యాయం లభించి తీరుతుంది. ఉగ్రదాడి చేసినవారికి, అందుకు కుట్ర చేసిన వారికి గట్టిగా బదులిస్తామని అన్నారు. ఉగ్రవాదంపై పోరాటం, దేశ ప్రజల ఐక్యత, 140కోట్ల మంది ప్రజల సంఘీభావం దేశానికి అతిపెద్ద బలమన్నారు. మనలో ఉన్న ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని దేశ ప్రజలకు మోదీ పిలుపునిచ్చారు. ఈ దాడిని భారత ప్రజలు ఒకే గొంతుతో వ్యతిరేకించడాన్ని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలోనే భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని మరోసారి కృతజ్ఞతలు చెప్పారు. దేశంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాల్సిన సమయం వచ్చిందని మోదీ వెల్లడించారు. ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా వారిని బయటకు లాగుతామని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నవారి వెన్ను విరుస్తామని వార్నింగ్ ఇచ్చారు.

# తీవ్రమైన ఎండలు

మొదటిపేజీ తరువాయి..

జారీ చేసింది. దాంతో వచ్చే ఐదు రోజులు తెలంగాణలోని ఈ 16 జిల్లాల్లో ఉష్ణోగ్రత 2-3 డిగ్రీలు పెరగనుంది. ముఖ్యంగా అదిలాబాద్, నల్గొండ, ములుగు, నిర్మల్, పెద్దపల్లి, రంగారెడ్డి, మంచిర్యాల, మహబూబాబాద్, సిరిసిల్ల, నిజామాబాద్, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి, జగిత్యాల, కరీంనగర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఇతర జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రత తక్కువగా నమోదయ్యే పరిస్థితి కన్పిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో వాతావరణ మార్పుల కారణంగా అకాల వర్షాలు పడవచ్చు. వర్షాలు పడేటప్పుడు ఉరుములు మెరుపులతో పిడుగులు పడే ప్రమాదం ఉంది. అందుకే అలాంటి పరిస్థితుల్లో ఆరుబయట, పొలాల్లో, చెట్లు, టవర్ల కింద ఉండవద్దని విపత్తు నిర్వహణ శాఖ సూచిస్తోంది. రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరగనున్నాయి. అటు వడగాలుల తీవ్రత కూడా ఉంటుంది. ఈ క్రమంలో చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు బయటకు రావద్దని సూచిస్తున్నారు.



## స్మితా సబర్వాల్‌కు షాకిచ్చిన ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

కేటాయించింది. అయితే ఆమెను తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ సభ్యురాలుగా కొనసాగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇటీవల కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆమె పోస్ట్ పెట్టడంతోని ప్రభుత్వం పక్కన పెట్టినట్టు రాజకీయ విశ్లేషకులు అంచన వేస్తున్నారు. ఇదే అంశంలో ఆమెకు పోలీసులు నోటీసులు ఇచ్చి విచారించారు. తెలంగాణ రాష్ట్రంలో భారీ స్థాయిలో ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. భారీగా ఐఏఎస్ అధికారులు ఈరోజు వివిధ శాఖల్లోకి కూడా బదిలీ అయ్యారు.
- ఇండస్ట్రీ, ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవోగా జయేశ్ రంజన్
- పరిశ్రమలు, వాణిజ్యం ప్రత్యేక ముఖ్యకార్యదర్శిగా సంజయ్ కుమార్
- పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి(హెచ్ఎండీఏ వెలుపల)- టీకే శ్రీదేవి
- పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి( హెచ్ఎండీఏ పరిధి)- ఇలంబర్తి
- రాష్ట్ర మానవహక్కుల కమిషన్ సెక్రటరీ, సీఈవోగా నిఖిల
- ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ సంగీత సత్యనారాయణ
- గుడ్ గవర్నెన్స్ వైఎస్ ఛైర్మన్‌గా శశాంక్ గోయల్
- ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీగా స్మితాసభర్వాల్
- కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా దానకిశోర్
- జెన్‌కో సీఎండీగా ఎస్.హరీశ్
- జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్
- ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా కె. శశాంక
- దేవాదాయశాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట ఈవోగా ఎస్. వెంకటరావు

## తెలంగాణ కొత్త సీఎస్ రామకృష్ణారావు

మొదటిపేజీ తరువాయి..

కసర్తు చేసిన తెలంగాణ ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్, ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా ఉన్న రామకృష్ణారావుకు కీలక బాధ్యతలు అప్పగించింది.
రామకృష్ణారావు సహా ఆరుగురు సీనియర్ అధికారుల పేర్లను సీనియారిటీ జాబితా ప్రకారం తెలంగాణ ప్రభుత్వం పరిశీలించింది. చివరగా 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన కె. రామకృష్ణారావును తదుపరి సీఎస్‌గా నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పనిలో ఆయన సమర్థత, అనుభవం లాంటి విషయాలను దృష్టిలో ఉంచుకుని 2014 నుంచి ఆర్థికశాఖ బాధ్యతలను నిర్వర్తిస్తున్న రామకృష్ణారావుకు సీఎస్‌గా బాధ్యతలు అప్పగించారు. కీలకమైన ఆర్థికశాఖ బాధ్యతలు చేపట్టిన ఆయనకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావడంలో అపారమైన అనుభవం ఉంది. శాంతికుమారి పదవీ విరమణ చేయనున్న క్రమంలో తెలంగాణ సీఎస్‌గా రామకృష్ణారావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.సోమేష్ కుమార్ తరువాత శాంతికుమారి సీఎస్ అయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక సైతం శాంతికుమారి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు కొనసాగించారు.

## పహల్గాం ఉగ్రవాద దాడి కేసు ఎన్ఐఏ చేతికి

మొదటిపేజీ తరువాయి..

సహకరిస్తాయి. మంగళవారం దాడి జరిగిన పహల్గామ్‌లోని బైసరన్ లోయ చుట్టూ ఉన్న ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను దర్యాప్తు అధికారులు వివరంగా పరిశీలిస్తున్నారు. అలాగే అక్కడి నుంచి ఎవరెవరు వెళ్లారనేది కూడా నిశితంగా పరిశీలిస్తున్నారు. ఉగ్రవాదుల కదలికల సరళి, కార్యాచరణ వ్యూహాలను గుర్తించడం దీని లక్ష్యం అని అధికారులు తెలిపారు. ఫోరెన్సిక్ నిపుణులు, సాంకేతిక బృందాల మద్దతుతో, ఎన్ఐఏ ఆ ప్రాంతంలో సమగ్ర శోధన నిర్వహిస్తోంది. ఆధారాలను సేకరించి దాడి వెనుక ఉన్న విస్తృత కుట్రను వెలికితీస్తోంది. ఎన్ఐఏ బృందాలు బుధవారం నుండి సంఘటనా స్థలంలో మోహరించి కీలకమైన ఆధారాలను కనుగొనే ప్రయత్నాలను ముమ్మరం చేశాయని అధికారులు తెలిపారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఏజెన్సీ ఈ కేసును చేపట్టింది.

## చౌటుప్పల్ వ్యవసాయం మార్కెట్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులకు హామీ

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం సందర్శించారు.





అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.ధాన్యం కొనుగోళ్లు ఎలా జరుగుతున్నాయని ఎమ్మార్వో, మార్కెట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ధాన్యం ఆరబోయడానికి సీసీ కాంక్రీట్ పనులను చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, బాబా షరీఫ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు, సంద గళ్ళ సతీష్ గౌడ్, బొడిగ బాలకృష్ణ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బొబ్బిళ్ళ మురళి, కామిశెట్టి భాస్కర్, అర్థ వెంకటరెడ్డి, బొబ్బిళ్ళ రాజేందర్, చెరుకు లింగస్వామి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన యునైటెడ్ పాస్టర్స్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏసయ్య

కోదాడ ఏప్రిల్ 27 (సాక్ష్యం)

నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో యునైటెడ్ పాస్టర్స్ నియోజకవర్గ అధ్యక్షుడు యేసయ్య ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించారు. నడిగూడెం మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు మాజీ క్రిస్టియన్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు వంటిపాక జానకి మాట్లాడుతూ పిల్లలు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల గురువుల మన్ననలను పొందాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు జగ్గు నాయక్, హెడ్ కానిస్టేబుల్ జాన్ రాంబాబు విజయానంద్ మోజస్ పాల్గొన్నారు.



## కిట్స్ కళాశాల విద్యార్థినుల కొవ్వొత్తుల ర్యాలీ

కోదాడ ఏప్రిల్ 27 (సాక్ష్యం)

పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి నులు పాహేల్గం ఉగ్రదాడికి నిరసన గా ఆదివారం భారీ కాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఉగ్ర దాడి లో మరణించిన వారి ఆత్మ కి శాంతి చేకూరాలని, పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఉగ్ర దాడి ని విద్యార్థి నులు ముక్తకంఠంతో ఖండించారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు నరసింహ రావు, విద్యార్థి నులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ రజతోత్సవ సభ సరికొత్త చరిత్ర సృష్టించబోతోంది

### పాపన్నపేట మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్.

సాక్ష్యం (పాపన్నపేట ఏప్రిల్ 27)

పల్లె పల్లెనా. గుబాలించిన గులాబీ జెండాలే ప్రతిదారి గులాబీ మయమై





వరంగల్ పయనమే అంటూ మండల కేంద్రమైన పాపన్నపేట గ్రామ బిఆర్ఎస్ .నాయకులు ఆదివారం వరంగల్ సభకు అట్టహాసంగా అన్ని వర్గాలను కలుపుకొని వెళ్లారు ఈ సందర్భంగా నాయకులు పాపన్నపేట మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్ మాట్లాడుతూ 25వ వసంతాల బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని. చరిత్ర చెప్పుకునేలా విజయవంతం కాబోతుందని వారు అన్నారు రాష్ట్ర రాజకీయాలలో బిఆర్ఎస్ . రజతోత్సవ. సభ సరికొత్త చరిత్ర సృష్టించబోతుందని వారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని వారు ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోయామని ప్రజలు ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్. పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు వరంగల్ సభకు బయలుదేరిన వారిలో పాపన్నపేట మాజీ ఉప సర్పంచ్ బాలరాజ్, మైనార్టీ నాయకులు ఎండీ నిజమొద్దీన్, సుంకరి కిష్టయ్య,, రంగంపేట్ శ్రీనివాస్,ఉప్పరి వెంకటేశం,కమ్మరి సాయిలు, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు

## బాపు కేసీఆర్ నాయకత్వంలోనే ప్రజా సంక్షేమం సాధ్యం- కార్పొరేటర్ మేకల సునీతరామ్ యాదవ్

మల్కాజ్గిరి ఏప్రిల్ 27 (సాక్ష్యం న్యూస్)

అభివృద్ధి, ప్రజా సంక్షేమం బీఆర్ఎస్ పార్టీ అధినేత బాపు కెసిఆర్ తోనే సాధ్యమని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ లోని ఎలుకతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజితోత్సవ సభకు గౌతంనగర్ డివిజన్ నుండి సుమారు 500 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ముందుగా మిర్జాలగూడ



చౌరస్తాలో ఏర్పాటుచేసిన పార్టీ జెండాను కార్పొరేటర్ సునీత రాము యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం మిర్జాలగూడ, మల్కాజ్గిరి మీదుగా భారీ ర్యాలీగా వరంగల్ సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు, సుమారు 500 మంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ 25వ రజితోత్సవ సభకు భారీగా తరలి వెళ్లిన మల్కాజ్గిరి పార్టీ శ్రేణులు

మల్కాజ్గిరి ఏప్రిల్ 27 (సాక్ష్యం న్యూస్)

మల్కాజ్గిరి నియోజకవర్గం నుండి చలో వరంగల్ లో జరిగే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభకు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్ళిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. మల్కాజిగిరి నియోజకవర్గంలోని అల్వాల్ సర్కిల్ , మల్కాజ్గిరి సర్కిల్ డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు , బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాలను ఆవిష్కరించి, అనంతరం బస్సులు, కారులను జెండా ఊపి భారీ ర్యాలీనీ ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి. దేశం మొత్తం కేసీఆర్ బహిరంగ సభ వైపు చూస్తుందనీ దేశ రాజకీయాల్లో



రజతోత్సవ సభ నిలిచిపోవడం ఖాయం కేసీఆర్ కు తెలంగాణకు పేగు బంధం, చావునోట్లో తల పెట్టి ప్రత్యేక తెలంగాణ సాధనకోసం కృషి చేసిన వ్యక్తి కేసీఆర్ అని ప్రజలు కేసీఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారనీ, కేసీఆర్ పాలనలో తెలంగాణ దేశానికే ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమాలలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ , కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్, మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బి ఆర్ యస్ నాయకులు జెఏసి వెంకన్న, బద్దం పరశురామ్ రెడ్డి, రాము యాదవ్, జి కే హనుమంత రావు, మురుగేశ్, అమీనుద్దిన్ , చిన్న యాదవ్, శివ కుమార్, లడ్డు నరేందర్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మే 12న యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు

నర్సంపేట ఏప్రిల్ 27( సాక్ష్యం న్యూస్ ) :

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, అసెంబ్లీ టైగర్ యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల ప్రారంభ సభ మే 12 వ తేదీన మచ్చాపూర్ స్తూపం వద్ద జరుగుతుందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని రేబల్లె గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పేరబోయిన చేరాలు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఓంకార్ త్యాగాలకు నిలువెత్తు ఆదర్శం అని రాజకీయాలకు వన్నె తెచ్చిన త్యాగధనులు అని చట్టసభల్లో ప్రజా ప్రతినిధులు ఎలా వ్యవహరించాలో ఆచరించి చూపి వన్నె తెచ్చిన మహోన్నత నేత అని అన్నారు. ఓంకార్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విరమణ తరువాత నర్సంపేట కేంద్రంగా మలి దశ భూ పోరాటం ప్రారంభమైందని అది జిల్లా వ్యాప్తంగా విస్తరించి లక్షలాది ఎకరాల భూ పంపిణీ జరిగిందని ఇది సహించని భూస్వాములు నరహంతక ముఠాలు కలిసి సాగించిన నిర్బంధంలో వందలాది మంది కార్యకర్తలు అమరత్వం పొందిరన్నారు. ఈ క్రమంలో నిర్బంధం పేరుతో నాటి సిపిఎం నాయకత్వం కామ్రేడ్ ఓంకార్ ని పార్టీ నుంచి వెళ్ళగొట్టటం జరిగిందని ఆ సమయంలో కామ్రేడ్ ఓంకార్ ప్రజలందరి ఒత్తిడితో 1984 ఫిబ్రవరి 18వ తేదీన వరంగల్ నగరంలో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (యంసిపి)ని ఏర్పాటు చేయడం జరిగిందని, కొద్ది కాలంలోనే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన సంబంధాలతో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యంసిపిఐ)గా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2006లో మరికొన్ని రాష్ట్రాల నుంచి పార్టీలో చేరికల తో దేశం లో కమ్యూనిస్టులను ఐక్యం చేయాలనే లక్ష్యంతో యంసిపిఐ(యు)గా పని చేస్తున్న క్రమంలో దేశంలో ఉన్న కుల సమస్యను కమ్యూనిస్టు పార్టీలు విస్మరించి అగ్రవర్ణాల చేతిలోకి దేశ పాలనా పగ్గాలు శాశ్వతంగా చేరడమే కాకుండా కమ్యూనిస్టు పార్టీల్లో బహుజన శక్తుల పొందిక తగ్గటం జరిగిందన్నారు. దేశ సామాజిక ఆర్థిక మూలాలను బూర్జువా భూస్వామ్య పెట్టుబడుదారి పాలక శక్తులు అనుభవిస్తూ బహుజనలో అణచివేస్తున్న తీరుతో కామ్రేడ్ ఓంకార్ దేశంలో కుల వర్గ జమిలి పోరాటాలు నిర్మించాలని దానిలో భాగంగా నే వర్గ వ్యవస్థలో బాగంమే కుల వ్యవస్థ అని అందుకు నూటికి తొంబై శాతం ఉన్న బహుజన సమాజం అధికారంలోకి రావాలని మహాజన ఫ్రంట్ నిర్మాణంలో బాగమయ్యారన్నారు. కామ్రేడ్ భీం రెడ్డి నర్సింహా రెడ్డి సామాజిక న్యాయం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడని అన్నారు.

ఇలాంటి త్యాగధనులు నిర్మాణం కావించిన యంసిపిఐ(యు) నేటికీ ఏ బూర్జువా పార్టీలతో కలువకుండ నిర్మాణం చేసిన కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా ప్రారంభం సభ మే 12న కామ్రేడ్ ఓంకార్ స్మారక స్తూపం వద్ద జరుగుతుందని దీనికి సామాజిక మేధావులు కవులు కళాకారులు హాజరవుతారని ఉద్యమ శ్రేయోభిలాషులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తు ఉద్యమాల కోసం సహకరించాలని కోరారు.

ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ గ్రామ మాజీ సర్పంచులు ఎండి హుస్సేన్ గీసపాక కొమురయ్య గ్రామ నాయకులు పెరబోయిన ఐలోని గటికే కోటేశ్వర్ సిరి బొమ్మల భాస్కర్ లాల్ మహమ్మద్ సిరి బొమ్మల సుధాకర్ లాసాని బాబురావు పకిడే చంద్రావు తదితరులు పాల్గొన్నారు.





## కాశ్మీర్ దాడిని ఖండించిన సిఐటియు నాచారం కమిటీ

సికింద్రాబాద్, సాక్ష్యం:

కాశ్మీర్ ప్రాంతంలోని పహల్గాం ఏరియాలో సాధారణ పౌరులు పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని కాల్చి చంపడం జరిగింది. ఈ యొక్క దాడులకు వ్యతిరేకంగా సిఐటియు నాచారం కమిటీ పి గణేష్ ప్రధాన కార్యదర్శిఆధ్వర్యంలో చౌదరి షాప్ ముందర భవన నిర్మాణ కార్మికుల తో ప్లకార్డ్స్ ప్రదర్శించి సిఐటియు జెండాలతో నినాదాలు చేస్తూ దాడులను ఖండించండి ప్రపంచ శాంతిని నెలకొల్పాలని దాడులకు ప్రతి దాడులు చేసి ఉగ్రవాదులను మట్టుపెట్టాలని నినాదాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గణేష్ మాట్లాడుతూ కాశ్మీర్లో జరిగిన దాడిపై నిఘా వైఫల్యం కొట్టొచ్చినట్టు కనబడుతుందని అన్నారు దా డి జరిగిన తర్వాత 30 నిమిషాల తర్వాత ఆర్మీ సైనికులు చేరుకోవడం జరిగింది. ఆ ప్రాంతం ఆర్మీ ఆధ్వర్యంలో లేకుండా ఉండడం మూలంగా ఈ పెద్ద ఎత్తున మారణకండకు ఉగ్రవాదులు పూనుకోవడం జరిగిందన్నారు. కాశ్మీర్లో ఇప్పుడిప్పుడే పర్యాటక అభివృద్ధి చెందుతున్న క్రమంలో ఉగ్రవాదులకు కంటగింపుగా ఉన్న సందర్భంగా పర్యాటకులను బెదిరింపులకు భయభ్రాంతులకు చేసి భవిష్యత్తులో కాశ్మీర్ ను అభివృద్ధి చెందకుండా చూసే క్రమంలో ఈ కుట్ర కోణం దాగి ఉందని అన్నారు. అందులో భాగంగానే 26 మంది ని చంపడం జరిగిందన్నారు. ఆ తర్వాత పర్యాటకులు వేలాది మంది వెనక్కి వెళ్లి నటువంటి పరిస్థితి కేవలం ఉగ్రవాదులు అభివృద్ధి చెందకుండా చేయాలని చూసినటువంటి పరిస్థితి చూస్తున్నామన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే వారిని చట్టపరంగా శిక్షించాలని కోరడం జరుగుతుంది. అట్లాగే కాశ్మీర్ ఎల్ఓసి ప్రాంతంలో సైనిక బలగాలను పెంచాలని అధునాతన ఆయుధాలతో గస్తీ చేపట్టాలని ఆ ప్రాంతాన్ని మొత్తం జల్లెడ పట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. లేకపోతే భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు అనేక చోట్ల పాల్పడి స్థానిక ప్రజలను పర్యటనకులను భయాందోళన గురి చేసే పరిస్థితి ఉండే విధంగా చూస్తారు కావున భారత ప్రజలను ఐక్యమ్ గా ఉంచడంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి సరైన గుణపాఠం చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత వెనువెంటనే ప్రభుత్వం కొన్ని కఠిననిర్ణయాలు తీసుకున్న సందర్భం చూస్తున్నాం అవి భవిష్యత్తులో మనకు ఏ మేరకు ఉపయోగపడతాయని ఇప్పుడే చెప్పలేము భారత ప్రజలను కాపాడుకోవడంలో భారత ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించాలని కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి పి ప్రభాకర్, సత్యనారాయణ, కనకయ్య , నాగభూషణం వీరయ్య ,కృష్ణ ,కిరణ్ ,రవి, నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.



## భూ భారతి చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

సిరోలు ప్రతినిధి, ఏప్రిల్ 27 (సాక్ష్యం న్యూస్):

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి' (ఆర్.ఓ.ఆర్) చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు కలుగుతాయని, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్. ఆదివారం సీరోలు మండలకేంద్రం లోని కాంపెల్లి రైతు వైదికలో ఏర్పాటుచేసిన సదస్సులో తెలంగాణ గీతం ఆలపించి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, భూభారతి నూతన చట్టంలోని అంశాలు చదివి రైతులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ భూభారతి చట్టంపై, అందులో పొందుపర్చిన అంశాల గురించి కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా కల్పిస్తుందని సూచించారు. భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ చట్టంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలోపు వాటిని పరిష్కరిస్తారని అన్నారు. తమకు న్యాయం జరగలేదని భావిస్తే రైతులు ఆర్డీఓకు, అనంతరం కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ లో కూడా అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలం లోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. ఆన్లైన్లో భూ భారతి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు భూభారతి చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగతా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు ఈ సదస్సులో నూతన చట్టంపై సంస్కృతిక సారధి సభ్యులు పాడిన పాటలు రైతులను ఆకట్టుకున్నాయి, ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహామూర్తి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస నారాయణమూర్తి,ఎంపిడిఓ ఎండి గౌస్, వ్యవసాయ శాఖ అధికారులు ఛాయ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






## ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం సక్సెస్

**చిల్లంచర్ల లో కంటి ఆపరేషన్ శిబిరానికి పోటెత్తిన కంటి రోగులు**

**ప్రగతి సేవా సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (సాక్ష్యం న్యూస్):

ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం సక్సెస్, చిల్లంచర్లలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి కంటి





రోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని ప్రగతి సేవా సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు తెలిపారు. గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ, ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ప్రగతి సేవా సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు, మాజీ ఎంపిపి గాదె అశోక్ రెడ్డి పాల్గొని కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఐనాల పరశు రాములు మాట్లాడుతు ఫిబ్రవరి మొదలుకొని ఇప్పటివరకు 13 ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాలు నిర్వహించి సుమారు 715 మందికి ఆపరేషన్ లు చేయించామని తెలిపారు.ప్రగతి సేవా సమితి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతతోపాటు నెలకు నాలుగు ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాలు నిర్వహిస్తున్నామని , వీటితోపాటు కుటుంబాల సర్వే ద్వార వివిధ రకాల రోగులను గుర్తించి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం వృత్తి నైపుణ్య శిక్షణనిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. శిబిరంలో 93 మందిని పరీక్షించగా 40 మంది ఆపరేషన్ కు ఎంపిక జరిగిందని వారిని హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి కి ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, శంకర కంటి ఆసుపత్రి ప్రోగ్రాం ఆఫీసర్ శివ రంగా,ప్రగతి సేవా సమితి తానంచర్ల ఏరియా కో ఆర్డినేటర్ తప్పెట్ల సతీష్, చిల్లంచర్ల కో ఆర్డినేటర్ అలువాల మంజుల,అబ్బాయిపాలెం కో ఆర్డినేటర్ జినక కృష్ణమూర్తి, మరిపెడ టౌన్ కో ఆర్డినేటర్ బోడ తుల్సానాయక్, యల్లంపేట కో ఆర్డినేటర్ నలబోతు విజయ, ప్రభుత్వ పాఠశాల అటెండర్ ఐనాల ఉపేంద్ర,శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది,వివిధ గ్రామాల నుండి కంటి రోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరించిన మంగళంపల్లి రాజు



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** సే నో టూ డ్రగ్స్ సే నో టు బెట్టింగ్ నినాదంతో జనగామ జిల్లాలో ఎర్త్ ఫౌండేషన్ క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 30వ తేదీ నుండి స్థానిక ప్రెస్టన్ గ్రౌండ్ లో నిర్వహిస్తుంది. ఎటువంటి ఎంట్రీ ఫీజు లేకుండా రూ. 10000/- ప్రథమ బహుమతి, రూ. 5000/- ద్వితీయ బహుమతి ఇవ్వబడుతుంది. కావున ఈ కార్యక్రమం పోస్టర్ట్ ను జనగామ మండలం చౌదారం గ్రామంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు ఆదివారం రోజున మాట్లాడుతూ గ్రామీణ యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎర్త్ ఫౌండేషన్ సేవలను గ్రామాభివృద్ధికోసం ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు యాసరపు కర్ణాకర్, చౌదరం గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజు, గ్రామ యువత, ఎర్త్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు మరికొన్ని విషయాలు తెలుసుకోవడానికి సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు 98667 86897, 9948901921

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి ఎమ్మెల్యే పల్లా ఘనస్వాగతం




**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం రోజున జరగబోయే గులాబీ పార్టీ రజతోత్సవ సంబురాల కార్యక్రమంకు విచ్చేసిన బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ గారిని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అదే విధంగా క్యాంపు కార్యాలయంలో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్న దాన వితరణ

– కార్యక్రమానికి హాజరైన తెలంగాణ ప్రభుత్వ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత



**సికింద్రాబాద్, సాక్ష్యం....** లాలాపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అమావాస్య అన్నదాన వితరణకు తెలంగాణ ప్రభుత్వ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత హాజరై అన్న ప్రసాదాన్ని వడ్డించారు. అన్నదానం వితరణకు సహకరించిన మడిపడిగ శ్రీనివాస్ గుప్తా, వెంకటేశ్వర్లు గుప్త, రాము గుప్త లకు సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కల్వ సుజాత మాట్లాడుతూ లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం తరఫున చేపట్టండం, సామాజిక కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమం చేయడంపై సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షులు నేతి రాములు గుప్త, మాజీ అధ్యక్షులు ఎనిశెట్టి కృష్ణ, అధ్యక్షులు మడిపడిగ శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి పందిరి సాంబశివరావు గుప్తా, కోశాధికారి ఎనిశెట్టి భాస్కర్ గుప్తా, మహిళా విభాగం అధ్యక్షురాలు ఎనిశెట్టి శ్రీదేవి, కాపర్తి ఇంద్రయ్య, ఉపాధ్యక్షులు ఎం.రవి ప్రకాష్, ఆర్ కిరణ్ కుమార్ గుప్తా సభ్యులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ రావు పేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఖానాపురం ఏప్రిల్ 27( సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా ఖానాపురం మండలం ధర్మ రావు పేట గ్రామంలో గణపతి రైతు పొదుపు పరపతి మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదివారం నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఖానాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డిలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్న ధాన్యం విక్రయించిన రైతులకు రూ500 బోనస్ వస్తుందన్నారు. దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోకూడదని ,ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ విజకరరావు, ఖానాపురం మండలం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వల్లే శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రవి , బుధరావుపేట గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ . లాల్ సాహెబ్ చాంద్ పాషా, ధర్మ రావు పేట గ్రామ పార్టీ అధ్యక్షులు రాజు, మల్లికార్జున్ ,సత్యనారాయణ ,రాజు, బాల్ తండా ముఖ్య నాయకులు , రైతులు పాల్గొన్నారు.

## నాచారం నుంచి బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్: టిఆర్ఎస్ శ్రేణులు



**సికింద్రాబాద్, సాక్ష్యం** వరంగల్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు నాచారం డివిజన్ నుండి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. సుమారు 400 మంది సభకు తరలి వెళ్లారు. స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు జన్మదిన వేడుకలు



**సికింద్రాబాద్, సాక్ష్యం...** మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ సీనియర్ నాయకులు ఎన్. రా%శీ%చందర్ రావు జన్మదిన వేడుకలు తార్నాకలో నాయకులు, కార్యకర్తలు మధ్యన ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు పోచయ్య యాదవ్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు

## వ్రితిక జన్మదినం సందర్భంగా సాయిబాబా పంచలోవావిగ్రహానికి విరాళం!




**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సాయిబాబదేవాలయం మరియు దత్తాత్రేయ దేవాలయా నిర్మాణంలో భాగంగా హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ మనుమరాలుచిరంజీవి వ్రితిక డాక్టర్ సుధాకర్ రచితల ఏకైక కూతురు వ్రీతిక12వ పుట్టినరోజు సందర్భంగా అమెరికా ఫ్లోరిడా నుండి శ్రీ గురు పీఠంలో స్థాపించబోయే శ్రీ షిరిడి సాయిబాబా పంచలోహ ఉత్సవ విగ్రహానికి 17వేల రూపాయలను విరాళంగా పంపించడం జరిగినది. అని సాయిబాబా ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిరంజీవి వ్రితిక ఎంతో సంస్కారంగా మన తెలుగువారి నాట్య కళావైభవాన్ని అభ్యసిస్తూ ఉన్నతమైన విద్యా నైపుణ్యతను కనబరుస్తూ చదువులో ఉన్నత స్థాయిని కనబరుస్తున్నారు. చిరంజీవి వ్రితిక భవిష్యత్తులో ఉన్నత చదువులు అభ్యసించి ఆయురారోగ్యాలతో బంగారు భవిష్యత్తు ప్రసాదించాలని దత్త స్వరూపులు శ్రీ సాయినాధుని ప్రార్థిస్తున్నాం చిరంజీవి వ్రితికను శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ తరపున అభినందిస్తూ ఆశీర్వదిస్తున్నాం అని అన్నారు

## పబ్బ రమేష్ గుప్త స్వరూప రాణి పుణ్య దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన పిఎంజి యువసేన సభ్యులు!



**సాక్ష్యం న్యూస్,శివంపేట.** బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, శివంపేట గ్రామ మాజీ సర్పంచ్ పబ్బరమేష్ గుప్తా స్వరూప రాణి పెళ్లిరోజు సందర్భంగా పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు పబ్బా రమేష్ గుప్తా స్వరూప పుణ్య దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి షాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పబ్బ రమాదేవి, భాస్కర్ గుప్తా, గడి గూడెం నాగరాజు, ఈసు గారి మల్లేశం, రాజిపేట శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు కారు ఢీ యువకుడు మృతి




**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** ఆర్టీసీ బస్సును కారు ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన మండలం లో దొంతి శభాష్ పల్లి రోడ్డు మార్గంలో మధ్యలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామానికి చెందిన శ్రావణ్ కుమార్ 19, తూప్రాన్ లో షాపింగ్ చేసుకొని తూప్రాన్ నుండి నర్సాపూర్ వైపు కారులో వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. శ్రవణ్ కుమార్ ను 108లో తూప్రాన్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఆర్టీసీ బస్సులో ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు.

## ఖానాపురం మండలంలో బీఆర్ఎస్ రజతోత్సవ సంబరాలు



**ఖానాపురం ఏప్రిల్ 27 (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని 21 గ్రామపంచాయతీలలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో పార్టీ జెండాలు ఎగురవేసి బీఆర్ఎస్ రజతోత్సవ సమరశంకానికి గులాబీ దండు కదిలింది. ఈసందర్భంగా బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మన ఇంటి పార్టీ బీఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సంబరాలతో ఖానాపురం మండలం అంతా గులాబీమయం అయిందన్నారు. ఖానాపురం మండల వ్యాప్తంగా సుమారు 3000 మంది కుటుంబ సభ్యుల మధ్య ఆయా గ్రామాల్లో పార్టీ జెండాలు ఎగురవేసి రజతోత్సవ సమర శంఖానికి బయలుదేరమన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకతతో ప్రజలు పార్టీ రజతోత్సవ సభకు వేలాదిగా తరలి వస్తున్నారని అన్నారు. ఖానాపురం మండలం నుండి స్వచ్ఛందంగా కేసీఆర్ ,పెద్ది పిలుపుతో వేలాదిగా తరలివస్తున్న కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. పార్టీ నిర్వహించే రజతోత్సవ సభతో కెసీఆర్ స్థానం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ప్రపంచమే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ మాట్లాడబోయే మాటలు కోసం ఎదురు చూస్తుందని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడు బిఆర్ఎస్ పార్టీ నిర్వహించే రజతోత్సవ సభకు వేలాదిగా పాదయాత్రగా వస్తున్నా.. లక్షలాదిగా మోటార్ సైకిల్ ర్యాలీగా వస్తున్నా.. మూగ జీవాలు సైతం కేసీఆర్ నిర్వహించే రజతోత్సవ సభకు విచ్చేస్తుంటే అధికార పార్టీ గుండెల్లో గుబులు పుట్టుకుందని ఎద్దేవా చేశారు. నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే రెండో అతిపెద్ద మహాసభగా చరిత్రలో నిలిచిపోతుందని దానికి మన ప్రాంత బిడ్డ పెద్ది నాయకత్వం వహించడం మన ప్రాంతానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు , క్లస్టర్ ఇన్చార్జిలు , మాజీ సర్పంచులు , మాజీ ఎంపీటీసీలు , సొసైటీ డైరెక్టర్లు , పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## తనస్వంత నిధులనుండి శివంపేట గ్రామా అభివృధే తన ధ్యేయంగా పని చేస్తున్న ప్రముఖ సంఘ సేవకులు!

తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా!




**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** మండల కేంద్రమైన శివంపేటలో తూప్రాన్ – నర్సాపూర్ ప్రధాన రహదారినుండి శివంపేట గ్రామంలోకి వెళ్లే ప్రధాన లింక్ రోడ్ పూర్తిగా ఆసౌకర్యంగా ఉండటం వలన గ్రామా ప్రజలు తీవ్ర ఇబందులకు గురిఅవుతున్నారని తన అనుచరుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘసేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా వెంటనే స్పందించి తన స్వంత నిధులతో అప్పటికప్పుడు జేసీబీ, డోజర్, మరియు టిప్పర్లతో మెటిరియల్ తెపించి రోడ్ మరమ్మతు చేపించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం కూడా మండల ప్రజల సౌకర్యం నిమిత్తం పెద్ద చెర్వు కట్ట కూడా తన స్వంత నిధులతోని మరమ్మతు చేయడం జరిగింది. ఈరోజు శివంపేట ప్రజల కోరిక మేరకు అప్పటికప్పుడు శివంపేట ప్రధాన రోడ్ నుండి గ్రామంలోకి వచ్చే ప్రధాన రోడ్ అసౌకర్యంగా ఉందని ప్రజలకు ఇబంది జరుగుతుందని తన స్వంత ఖర్చులతో మరమ్మతు చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప్ప సర్పంచ్ పద్మా




వెంకటేష్, తెరాస గ్రామశాఖ అధ్యక్షులు లక్ష్మి నర్సయ్య, మాజీ వార్డు సభ్యులు పోచగౌడ్, కొండల్, సింహం, వెంకటేష్,లక్ష్మి నారాయణ, రాజు,కృష్ణ,సంతోష్,బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు బసంపల్లి రామా గౌడ్ పిఎంజి యువసేన సభ్యులు అశోక్, త్రినేష్ గౌడ్, గౌండ స్వామి, అర్జున్, మలేష్, సత్యనారాయణ, శ్రీను, వెంకటేష్, శ్రీకాంత్, శ్రీను, కుమార్, నాగరాజు, బలరాం, సురేష్, మహేష్, నవీన్, సుదర్శన్ గౌడ్, వెంకటేష్,రవి,నర్సింలు, తిరుపతి, వేణు, చారి, శామ్, హరి, సాయి, తదితరులు పాల్గొన్నారు. గ్రామప్రజలు పబ్బ మహేష్ గుప్తా ను గ్రామంకోసం చేస్తున్న సేవలు అభినందనీయం అని కొనియాడారు

## ఐదవ డివిజన్‌లో బీజేపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతిశుభాష్ రెడ్డి





**సికింద్రాబాద్, సాక్ష్యం** మల్లాపూర్ డివిజన్లో బిజెపిని బూత్ స్థాయి నుంచి పటిష్టపరిచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మల్లాపూర్ లోని స్వాగత్ కన్వెన్షన్ హాల్లో డివిజన్ అధ్యక్షులు గూడురు శైలేష్ రెడ్డి (జీఎస్ఆర్)ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ నుంచి బిజెపి కార్పొరేటర్ ను గెలిపించుకునేందుకు అందరూ సైనికుల పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు శైలేష్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్లో బిజెపి బలోపేతానికి అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి, బిజెపి డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సంగిశెట్టి రవీంద్ర సాగర్,జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు సతీష్ గౌడ్, సీనియర్ నాయకులు దొడ్డి యాదగిరి, గంగాధర్, గణేష్,తిరుపతి రెడ్డి,లక్ష్మారెడ్డి,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సుజాత,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు సబితా, డివిజన్ ఎస్సి మోర్చా అధ్యక్షుడు రామ్ చందర్, డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ప్రజాపతి విజయ్ కిరణ్ రెడ్డి, నవీన్, శివ, వీరేష్, ఎల్లేష్ మాధవ్, మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి చేతుల మీదుగా శైలేష్ రెడ్డి అధ్యక్ష నియామక పత్రాన్ని అందుకున్నారు.

## శివంపేట మండలం నుండివరంగల్ సభకు భారీగా బయలుదేరిన నాయకులు కార్యకర్తలు!





**సాక్ష్యం న్యూస్,శివంపేట.** బిఆర్ఎస్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు శివంపేటమండలం నుండి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరారు. బిఆర్ఎస్ పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షులు రాజారమణ గౌడ్ఆవిష్కరణ చేశారు.అనంతరం మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ వరంగల్ సభకు కార్యకర్తలు స్వచ్ఛందంగా రావడం చాలా సంతోషంగా ఉందని మండల పార్టీ అధ్యక్షులు రమణా గౌడ్ అన్నారు. ప్రజలతో పాటు కేసీఆర్ సభ కోసం ఆయన మాటలు వినడానికి ఆసక్తిగా రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు . అనంతరం నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జెండా ఊపి బస్సును ప్రారంభించారు . ఈ బస్సులో నాయకులు కార్యకర్తలుబీఆర్ఎస్ సభకు బయలుదేరారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్, శివంపేట మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవుని దయతో 'మాకుల' జాతర విజయవంతం

– సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు – ఆలయ ఈఓ కలకోట వేణుగోపాల్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి** కోరిన కోర్కెలు తీర్చి భక్తుల కొంగు బంగారంగా భాసిల్లుతున్న శ్రీ మాకుల శ్రీ వేంకటేశ్వరస్వామి జాతర దేవుని దయతో విజయవంతమైందని మాకుల వేంకటేశ్వరస్వామి దేవస్థాన ఈఓ కలకోట వేణుగోపాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ జాతరను అందరి సహాయ సహకారాలతో విజయవంతం చేయగలిగామని, జాతర ఏర్పా ట్లు,నిర్వహణ సంతృప్తికరంగా ఉ న్నాయన్నారు.విధి నిర్వహణలో సహకరించిన పోలీస్,మున్సిపల్, రెవెన్యూ,ఆరోగ్య,విద్యుత్ తదితర శాఖల అధికారులు, సిబ్బందితో పాటు పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, పూజారులు సమన్వయంతో పని చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జారత విజయవంతం చేశారని తెలిపారు. జాతర విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### చౌటుప్పల్ వ్యవసాయం మార్కెట్

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం సందర్శించారు.అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.ధాన్యం కొనుగోళ్లు ఎలా జరుగుతున్నాయని ఎమ్మార్వో, మార్కెట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ధాన్యం ఆరబోయడానికి సీసీ కాంక్రీట్ పనులను చేయిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, బాబా షరీఫ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు, సంద గళ్ళ సతీష్ గౌడ్, బొడిగ బాలకృష్ణ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బొబ్బిళ్ళ మురళి, కామిశెట్టి భాస్కర్, అర్థ వెంకటరెడ్డి, బొబ్బిళ్ళ రాజేందర్, చెరుకు లింగస్వామి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ టౌన్ సిఐ ' పెండ్యాల దేవేందర్ 'కు రివార్డు

– డీజీపీ చేతులు మీదుగా రివార్డు అందుకున్న పెండ్యాల దేవేందర్



**వరంగల్ ,ఏప్రిల్27(సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ టాస్క్ ఫోర్స్ విభాగంలో విధులు నిర్వహించిన సీ.ఐ పెండ్యాల దేవేందర్ కు మాదకద్రవ్యాలు నిర్మూలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా రివార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సిఐ పెండ్యాల దేవేందర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు నిర్మూలనలో భాగంగా నాకు అవార్డు రావడం అవార్డుని తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీద నుంచి అందుకోవటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అలాగే యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి వారి భవిష్యత్తుకు బాటలు వేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పెండ్యాల దేవేందర్ యువతకు సందేశం ఇచ్చారు. సి.ఐ పెండ్యాల దేవేందర్ మాదకద్రవ్యాల నిర్మూలన రివార్డు అందుకున్నందుకు పలువురు ఉన్నత అధికారులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివెళ్లిన నేతలు



**హైదరాబాద్, ఏప్రిల్ 27, సాక్ష్యం న్యూస్ :** వరంగల్ ఎల్కతుర్తిలో ఆదివారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రేషం మల్లేష్, సిరిగిరి శ్యామ్‌ల ఆధ్వర్యంలో రాంనగర్ చౌరస్తా వద్ద గల అమరవీరుల స్థూపం వద్ద నివాళి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాంనగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి హాజరై అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అక్కడి నుంచి వాహనాల్లో వరంగల్ సభకు తరలివెళ్లారు. సభకు తరలివెళ్లిన వారిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కల్వగోపి, రోషం బాలు, కార్తీక్ యాదవ్, సత్యనారాయణ, వెంకటేష్, అరుణ్, అమిత్, మధు, అరవింద్, అజ్జు, సాయి, భాస్కర్, సాయియాదవ్, శ్రీకాంత్, కిట్టు, రాహుల్, నారాయణ, ధర్మేందర్, నందు తదితరులు న్నారు.

### దళిత జన సమితి కార్యకర్త కళ్యాణ్‌ను

## పరామర్శించిన, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్



**సికింద్రాబాద్, సాక్ష్యం.... ఏప్రిల్ 27. ....**గత 4రోజుల క్రిందట మల్కాజ్గిరి మిర్జాల్ గూడ కమాన్ సమీపంలో బైక్ రాపిడో నడుపుతూ జీవనం సాగిస్తున్న (డిజేఎస్ )దళిత జన సమితి కార్యకర్త గంధం కళ్యాణ్ ను వెనుక నుండి వచ్చిన కారు ఢీకొట్టడంతో కాలుకు గాయం అయ్యింది...కళ్యాణ్ అక్కడికక్కడే కింద పడి అవస్థతో బాధపడుతున్న విషయం తెలుసుకొని దళిత జన సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్ వెంటనే తనని మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ పరిధికి వెళ్లి అక్కడ ఎస్సైతో సమస్యను చర్చించి ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే స్పందించారాని బొజ్జ రమేష్ పేర్కొన్నారు. మీర్జాల్ గుడ కమాన్ దగ్గర జరిగిన సంఘటన సిసి ఫుటేజ్ లో పరిశీలించి తక్షణమే వాహనం నెంబర్ ద్వారా అతనిని పట్టుకోవడం జరిగిందన్నారు. నిరుపేద కుటుంబమైన గంధం కళ్యాణ్ కు తగిన న్యాయం చేయాలని మల్కాజ్గిరి ఎస్సై కొండల్ ని కోరి తన కుటుంబానికి న్యాయం చేపించడం జరిగిందన్నారు. గాయానికి గురైన అతను దాదాపు 20 రోజులపాటు ఇంట్లో ఉ ఒడవలసి వచ్చింది. వాహనం ప్రమాదానికి కారణమైన వ్యక్తి ద్వారా వారితో ఆర్థిక సాయం కూడా ఇప్పించి న్యాయం చేయడం జరిగిందన్నారు. ఆదివారం తన నివాసానికి వెళ్లిన డి జె ఎస్ దళిత జన సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్ ఆయనను పరామర్శించి యోగక్షేమలు తెలుసుకొని ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. డీజే ఎస్ తన కార్యకర్తలకు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉ ఒటుందని ఆయన పేర్కొన్నారు.

## ఆస్తి తగాదాలతో.. తమ్ముడి కుటుంబం పై అన్న దాడి

– తగలబెట్టిన ద్విచక్ర వాహనం – కారు అద్దాలు ధ్వంసం

– న్యాయం చేయాలని వేడుకుంటున్న బాధితులు చల్ల ఉమారవి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 సాక్ష్యం న్యూస్** ఆస్తి తగాదాలతో అన్నదమ్ముల మధ్య గొడవ జరగగా...తమ్ముడు భార్యపై అన్న పెట్రోల్ తో దాడి చేయగా త్రుటిలో తప్పించుకొని పక్కనే ఉన్న ద్విచక్ర వాహనం పూర్తిగా దగ్ధమైంది...అలాగే ఇంటిముందు పార్క్ చేసి ఉన్న కారు అద్దాలను పూర్తిగా ధ్వంసం చేశారు.. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామంలో చోటుచేసుకుంది.. బాధితులు చల్ల ఉ మారవి తెలిపిన వివరాల ప్రకారం ఐదు ఎకరాల భూమి విషయంలో గత పది సంవత్సరాల నుండి మా అన్న అయినా చల్ల సత్యనారాయణ భూ విషయంలో తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని, భూమిపై వస్తే బెదిరింపులకు గురి చేస్తూ వస్తున్నారన్నారు..మా తల్లిదండ్రులు చల్లా మల్సూర్ ఉపేంద్ర కు ముగ్గురు సంతానమని పెద్దవాడైన సత్యనారాయణ భూమి విషయంలో కన్న తల్లిదండ్రులకు,తోడబుట్టిన అన్నదమ్ములకు ఇబ్బందులకు గురి చేస్తూ ఒక్కరే భూమిని ఆక్రమించుకొని తింటున్నారన్నారు.. ఈ విషయమై రెండు నెలల క్రితం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని పోలీసులు ముగ్గురు సమభాగం తీసుకోవాలని తీర్పు చెప్పారన్నారు.. అందులో భాగంగానే 5 ఎకరాల మామిడి తోటలో నా భాగంలో నేను మామిడికాయలు కోస్తూ ఉండగా, పెట్రోల్ బాటిల్ తో వచ్చే నా భార్య పై దాడి చేయగా త్రుటిలో తప్పించుకుందని,పక్కనే ఉన్న ద్విచక్ర వాహనం పూర్తిగా కాలిపోయిందని, అలాగేరి కారు అద్దాలు ధ్వంసం చేసి రాళ్లతో కొట్టి అనరాని మాటలు తిడుతూ చంపేస్తానని బెదిరించారన్నారు.. రాజకీయ పలుకుబడితో నన్ను ఎవరు ఏం చేయలేరు అనే ధీమాతో అన్న అయినా సత్యనారాయణ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని, వీరారం గ్రామంలో బతకడానికి ఇబ్బందిగా ఉందని పోలీస్ వారు నాకు న్యాయం చేయాలని వేడుకున్నారు...అన్న చల్ల సత్యనారాయణ తో మాకు ప్రాణహాని ఉందని తెలిపారు.

## సాంస్కృతిక సారధి బృందాల పాటల ద్వారా నూతన భూభారతి- 2025 చట్టంపై విస్తృత ప్రచారం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 సాక్ష్యం న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులలో సాంస్కృతిక సారథి బృందాలు కొమిరె వెంకన్న, మెరుగు రవీందర్ గౌడ్, గిద్దె రాంనర్సయ్య, బృందాలు విస్తృతంగా సామాన్య ప్రజలకు రైతులకు అర్థమయ్యే రీతిలో భూభారతి చట్టంపై తమ పాటల ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు. రెవెన్యూ సదస్సులు ప్రారంభానికి ముందు రైతులను సమీకరించి రైతు వేదికలలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి చట్టం, ఆరు గ్యారంటీల పథకాల అమలు రాజీవ్ యువ వికాసం పథకం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్, రైతు భరోసా రుణమాఫీ, సన్న బియ్యం పథకం, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత, మహాలక్ష్మి పథకం, ప్రభుత్వం చేపట్టిన అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తమ పాటలు, ఆటలు ప్రదర్శనల ద్వారా అందరిని ఆకట్టుకుంటున్నాయి.

# ఆపరేషన్ కగార్ తక్షణమే ఆపాలి

– బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటై 25 ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా ఆ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తి వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షత ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్, బీజేపీలపై విరుచుకు పడ్డారు. ముఖ్యంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మావోయిస్టులను సమూలంగా ఏరి వేయడానికి చేపట్టిన 'ఆపరేషన్ ' కగార్ తక్షణమే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో గిరిజనులను, అమాయకులను ఊచకోత కోస్తున్నారని తెలిపారు. అధికారం చేతిలో ఉందని ప్రాణాలు తీసుకుంటూ పోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో కరెక్ట్ కాదని అన్నారు. మావోయిస్టులు శాంతి చర్చలకు వస్తామని అంటున్నారని, వెంటనే కూంబింగ్, కాల్పులు ఆపి.. వారితో చర్చలకు ముందుకు రావాలని కేంద్రానికి సూచించారు. ఆపరేషన్ కగార్ ఆపి, శాంతి చర్చలు జరపాలని కోరుతూ తమ పార్టీ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తుందని కేసీఆర్ పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు గడిచినా తెలంగాణకు బీజేపీ 11 రూపాయలు ఇవ్వలేదని ఆరోపించారు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కున్నారని మండిపడ్డారు. తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు కూడా బీజేపీ జాతీయ హోదా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా ప్రధాని నరేంద్ర మోడీ తల్లిని చంపి బిడ్డను బతికించారనే నింద తెలంగాణపై మోపారని కేసీఆర్ ఫైర్ అయ్యారు.

### కాంగ్రెస్ ఆధ్వర్యంలో

## మల్లాపూర్ 5వ డివిజన్‌లో నిరసన ర్యాలీ



**సికింద్రాబాద్, సాక్ష్యం** ఇటీవల జరిగిన కాశ్మీర్ పహల్గం ఉగ్రవాదులు దాడిలో బలైన భారత దేశ బిడ్డలకు న్యాయం చేసే దిశగా మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ 5వ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఎలిఫెంట్ సర్కిల్ నుంచి కోవొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితి గా మల్లాపూర్ కో ఆర్డినేటర్ సింగి రెడ్డి ధన్ పల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు,బొంగోని ఉమేష్, పీజీ. సుదర్శన్, దంతురి రాజు, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్ ఎస్వీ.కిట్టు, ముజీబ్, శ్రీనివాస్, మహిళా నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, నాయకులు, భారత దేశ అభిమానులు పాల్గొన్నారు.

## తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్ పార్టీయే

బీఆర్ ఎస్ రజతోత్సవ వేడుకలలో కేసీఆర్

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ విలన్ నంబర్ 1 అని బీఆర్ ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. 1956లో బలవంతంగా ఆంధ్రతో కలిపింది జవహర్‌లాల్ నెహ్రూ అయితే, 1969లో తెలంగాణ ఉద్యమం వస్తే.. మళ్లీ కాంగ్రెస్ పార్టీ నిరంకుశంగా అణచివేసిందని విమర్శించారు. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్ పార్టీయేనని వ్యాఖ్యానించారు. బీఆర్ ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. తొలుత జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నిమిషం పాటు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వలసవాదుల విషకౌగిలిలో నలిగిపోతున్న నా భూమికి విముక్తి కల్పించాలనే లక్ష్యంతో ఒక్కడినే బయల్దేరానని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం బయల్దేరిన సమయంలో కొందరు వెటకారం చేశారని, అన్నింటినీ అధిగమించి పోరాడి తెలంగాణను సాధించానని చెప్పారు. ప్రజలు దీవిస్తే పదేళ్లపాటు ధగధగలాడే తెలంగాణను తయారు చేసుకున్నామన్నారు. "1969లో మూగబోయిన తెలంగాణ ఉద్యమానికి మళ్లీ జీవం పోశాను. కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసమైన జలదృశ్యం వేదికగా తెరాస ఆవిర్భావం జరిగింది. ఉద్యమ జెండాను దించితే నన్ను రాళ్లతో కొట్టి చంపమని ఆనాడు చెప్పాను. 60 ఏళ్ల సమైక్య పాలనలో తెలంగాణ ప్రజలు ఎన్ని బాధలు పడ్డారో నాకు తెలుసు. ఆనాడు కాంగ్రెస్, తెదేపాలో ఉన్న నేతలు పదవుల కోసం పెదాలు మూసుకొని కూర్చున్నారు. శాసనసభలో తెలంగాణ అనే పదమే ఉపయోగించవద్దని రూలింగ్ ఇచ్చారు. తెరాస ఏర్పాటు తర్వాత మలిదశ ఉద్యమం ఉద్ధృతమైంది. సాగరహారం, వంటావార్పు, సకలజనుల సమ్మె వంటి కార్యక్రమాలతో ఉద్యమాన్ని ఉద్ధృతం చేశాం""సాధించుకున్న తెలంగాణలో ప్రజలు దీవించి పదేళ్లపాటు అవకాశమిస్తే.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాం. ప్రాజెక్టులు నిర్మించి సాగుభూమిని గణనీయంగా పెంచాం. మూడేళ్లలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాం. అద్భుతమైన తెలంగాణను నిర్మించుకున్నాం. పంజాబ్‌ను తలదన్నేలా పంటలు పండే రాష్ట్రాన్ని నిర్మించుకున్నాం. షేర్‌షా కాలం నుంచి స్వాతంత్ర్యం వచ్చే వరకు రైతుల నుంచి ఎన్నో పన్నులు వసూలు చేశారు. వారి నుంచి పన్నులు వసూలు చేసిన వారే తప్ప.. వారికి మేలు చేసిన వాళ్లు లేరు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే పట్టించుకున్న నాథుడు లేడు" "రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు రైతుబంధు పథకం తీసుకొచ్చాను. రైతుబీమా అమలు చేసి రైతు కుటుంబాలను ఆదుకున్నాం. భారాస హయాంలో రైతుబంధు పథకం నిరాటంకంగా అమలైంది. వానాకాలం, యాసంగి పంటలకు సకాలంలో రైతుబంధు జమచేశాం. ఎన్నికల అజెండాలో చెప్పని ఎన్నో పథకాలను అమలు చేశాం. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యాణలక్ష్మి, చేపల పెంపకం వంటివి అమలు చేశాం. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించి ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చేశాం. రాష్ట్రంలో 3 మాత్రమే ఉన్న వైద్య కళాశాలల సంఖ్యను 33కి పెంచాం"

**తెలంగాణకు ఏం బీమారి వచ్చింది?**

"ఎన్నో అద్భుతాలు సాధించుకున్న తెలంగాణకు ఇవాళ ఏం బీమారి వచ్చింది. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ముందు ఎన్నెన్నో చెప్పారు. దిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు ఎన్నోహా హామీలిచ్చారు. పింఛను రూ.2 వేలు ఉంటే కాంగ్రెసోళ్లు రూ.4 వేలు వేస్తామన్నారు. మేం రైతుబంధు రూ.10వేలు ఇస్తే.. రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది. చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామన్నారు. రూ.2 లక్షల రుణమాఫీని ఒక్క సంతకంతో రద్దు చేస్తామని చెప్పారు. కల్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తామన్నారు. ఇప్పటికీ పింఛన్లు పెరగలేదు, రుణమాఫీ పూర్తి కాలేదు. ఎన్నో మాటలు చెప్పి ప్రజలను ఏమార్చారు""ఉచిత బస్సులు పెట్టి మహిళలు జుట్లు పట్టుకొని కొట్టుకునే పరిస్థితి తెచ్చారు. ప్రతి చెడు విషయానికి కేసీఆర్ కారణమని చెబుతున్నారు. మమ్మల్ని ఎవరూ నమ్మడం లేదు.. అప్పు పుడతలేదని దివాలా మాటలు మాట్లాడుతున్నారు. హామీల గురించి అడిగితే.. సంక్రాంతి, మార్చి అంటూ గడువులు చెబుతున్నారు. నా కళ్లముందే తెలంగాణ ఇలా అయిపోతుంటే దుఃఖం వస్తోంది. మళ్లీ కరెంట్ కోతలు, మోటార్లు కాలిపోయే రోజులు వచ్చాయి. కేసీఆర్ మంచిగా ఇచ్చిన కరెంట్‌కు ఇవాళ ఏమయిందని అడుగుతున్నాం. భూములు ధరలు ఎందుకు తగ్గాయి? నీళ్లు ఎక్కడికి పోయాయి? వడ్లు కొనే దిక్కులేదు.. కల్లాల్లో రైతులు ఏడుస్తున్నారు. 2014కు ముందున్న పరిస్థితులు మళ్లీ వచ్చాయి"హాభారాస అధినేత కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.



# ఉత్కంఠ పోరులో ఆర్సీబీ విజయం

## పట్టికలో బెంగళూరు టాప్‌లోకి ఆర్సీబీ

ఐపీఎల్ 2025లో భాగంగా ఢిల్లీ అరుణ్ జెట్లీ స్టేడియం వేదికగా తాజాగా జరిగిన కీలక మ్యాచులో ఢిల్లీ క్యాపిటల్స్ పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అద్భుత విజయం సాధించి ప్రతీకారం తీర్చుకుంది. 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆర్సీబీ అదరగొట్టింది. విజయంలో బ్యాటుతో కోహ్లీ(51), కృనాల్ పాండ్య (73), బంతితో భువనేశ్వర్ కుమార్, హెజిల్ వుడ్ కీలకంగా వ్యవహరించారు. కాగా, రీసెంట్ గా ఈ రెండు జట్ల మధ్య చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచులో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇకపోతే ఈ విజయంతో ఆర్సీబీ ప్లే ఆఫ్స్‌కు మరింత చేరువైంది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ఈ సీజన్ లో ఆర్సీబీకి ఇది ఏడో విజయం. 163 పరుగుల లక్ష్య ఛేదనను ఆర్సీబీ 18.3 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. 165 రన్స్ చేసింది. ఛేదనలో ఆర్సీబీకి మంచి ఆరంభం దక్కలేదు. జకోబ్ బెథెల్ (6 బంతుల్లో 12 1 ఫోర్ల, 1 సిక్స్ ) దూకుడుగా ఆడి త్వరగా పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత దేవదత్ పడిక్కల్ (0), రజత్ పటీదార్ (6) విఫలమయ్యారు. కానీ విరాట్ కోహ్లీ (47 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 51 పరుగులు), కృనాల్ పాండ్య (47 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సుల సాయంతో 73 రన్స్) హాఫ్ సెంచరీలతో మెరిశారు. ఈ సీజన్ లో కోహ్లీకి ఇది ఆరో అర్ధ శతకం కావడం విశేషం. ఆఖర్లో టిమ్ డేవిడ్ (5 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 19 పరుగులు) మెరుపులు మెరిపించాడు. అక్సర్ పటేల్ 2 వికెట్లు తీయగా.. దష్మంత్ చమీర ఓ వికెట్ పడగొట్టాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఢిల్లీ బ్యాటర్లలో అభిషేక్ పోరెల్ (11 బంతుల్లో 28 పరుగులుబీ 2 ఫోర్లు, 2 సిక్సులు) దూకుడుగా ఆడినప్పటికీ ఎక్కువ సేపు క్రీజులో నిలవలేదు. ఫాఫ్ డుప్లెసిస్ (26 బంతుల్లో 22బీ 2 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. అయితే హేజిల్‌వుడ్ ఈ జోడిని విడదీసి ఆర్సీబీకి మొదటి బ్రేకిచ్చాడు. ఆ తర్వాత కరుణ్ నాయర్(4)ను యశ్ దయాల్ ఔట్ చేశాడు. దీంతో 44 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి దశలో కేఎల్ రాహుల్ (39 బంతుల్లో 41బీ 3 ఫోర్లు) వచ్చి పరుగులు చేయడానికి కాస్త తడబడ్డాడు. అక్సర్ పటేల్ (13 బంతుల్లో 15) పర్వాలేదనిపించాడు. ఆఖర్లో ట్రిస్టన్ స్టబ్స్ (18 బంతుల్లో 5 ఫోర్లు,1 సిక్స్ సాయంతో 34 పరుగులు) మంచి ప్రదర్శన చేశాడు. విప్రాజ్ నిగమ్ (12) పరుగులు చేశారు. దీంతో ఢిల్లీ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. ర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 3/33, జోష్ హెజిల్ వుడ్ 2/36, యశ్ దయాల్, కృనాల్ పాండ్య తలో వికెట్ దక్కించుకున్నారు.




## బుమ్రా ఖాతాలో అదిరే రికార్డు

భారత ఫాస్ట్‌బౌలర్ జస్ప్రీత్ బుమ్రా నైపుణ్యాలు అసామాన్యమైనవని అన్న సంగతి తెలిసిందే. బుమ్రాను ఎన్నిసార్లు ఎదుర్కొన్నా.. మళ్లీ అతడి బౌలింగ్‌కు అలవాటు పడడానికి సమయం పడుతుందని బ్యాటర్లు కూడా చెబుతుంటారు. ఎందుకంటే అంతలా బుమ్రా.. తన బౌలింగ్ తో ప్రత్యర్థి బ్యాటర్లను బెంబేలెత్తిస్తుంటాడు. అయితే తాజాగా ఐపీఎల్ 2025లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్ తో జరుగుతోన్న మ్యాచులో బుమ్రా అదిరే రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మ్యాచులో మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో భారీ స్కోరు చేసింది. 7 వికెట్లు కోల్పోయి 215 పరుగులు చేసింది. అయితే ఆ తర్వాత లక్ష్య ఛేదన కోసం బరిలోకి దిగిన లక్నో బ్యాటర్లను ముంబై బౌలర్లు బానే కట్టడి చేశారు. ముఖ్యంగా బుమ్ బుమ్ బుమ్రా ఏకంగా 4 వికెట్లు తీశాడు. ఈ క్రమంలోనే అయిడెన్ మరక్రమ్ వికెట్ తీసిన బుమ్రా.. అదిరే ఘనత సాధించాడు.ఐపీఎల్ లో ముంబై ఇండియన్స్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు బుమ్రా. అలానే దిగ్గజ క్రికెటర్ లసిత్ మలింగ రికార్డును బ్రేక్ చేశాడు. ఇంతకుముందు 170 వికెట్లతో మలింగతో సమంగా ఉన్న బుమ్రా.. తాజా మ్యాచులో 171 వికెట్లను ఖాతాలో వేసుకున్నాడు. మలింగ 170 వికెట్లను 122 మ్యాచుల్లో19.79 సగటుతో, 7.14 ఎకానమీతో తీశాడు. బుమ్రా 139 మ్యాచుల్లో 7.31 ఎకానమీ రేటు, 9.79 సగటుతో 171 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ లో ముంబై తరఫున బుమ్రా బెస్ట్ బౌలింగ్ ఫిగర్ 5/10. 2022లో కేకేఆర్ పై ఈ ప్రదర్శన చేశాడు. కానీ ఈ మ్యాచులో ముంబై 52 పరుగులు తేడాతో ఓడింది.బుమ్రా - 177 వికెట్లు, లసిన్ మలింగ - 170 వికెట్లు, హర్భజన్ సింగ్ - 127 వికెట్లు, మిచెల్ మెక్ క్లెనాఘాన్ - 71 వికెట్లు, కీరన్ పొలార్డ్ - 69 వికెట్లు, హార్దిక్ పాండ్య - 65 వికెట్లు తీశారు.

## భువి టెర్రిఫిక్ బౌలింగ్

ఐపీఎల్ 2025లో భాగంగా జరుగుతోన్న కీలక మ్యాచులో ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడ్డాయి. ఢిల్లీ అరుణ్ జెట్లీ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచులో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 162 స్కోర్ చేసింది. ఆర్సీబీ ముందు 163 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. మిడిల్ ఓవర్లలో అంతగా పరుగులు రాలేదు. ఆఖర్లో ట్రిస్టన్ స్టబ్స్ మంచి ప్రదర్శన చేయడంతో ఈ మాత్రం స్కోరు చేసింది. జట్టుకు మంచి ఫినిష్ అందించాడు. తన ఎఫీషియన్సీ బ్యాటింగ్ మంచి షాట్లు ఆడాడు. ఆర్సీబీ బౌలర్లు కూడా మంచి ఎఫర్ట్ ఇచ్చారు. ఢిల్లీ బ్యాటర్లలో అభిషేక్ పోరెల్ (11 బంతుల్లో 28 పరుగులుబీ 2 ఫోర్లు, 2 సిక్సులు) దూకుడుగా ఆడినా ఎక్కువ సేపు క్రీడులో ఉండలేకపోయాడు. ఫాఫ్ డుప్లెసిస్ (26 బంతుల్లో 22బీ 2 ఫోర్లు) నామమాత్రపు పురగులు చేశాడు. హేజిల్‌వుడ్ వీరిద్దరిని విడదీసి ఆర్సీబీకి బ్రేకిచ్చాడు. ఫామ్‌లో ఉన్న కరుణ్ నాయర్(4)ను యశ్ దయాల్ పెవిలియన్ పంపాడు. 44 పరుగులకే రెండు వికెట్లు పడిన సమయంలో వచ్చిన కేఎల్ రాహుల్ (39 బంతుల్లో 41బీ 3 ఫోర్లు) పరుగులు చేయడానికి కాస్త కష్టపడ్డాడు. తడబడుతూ ఆడాడు. అక్సర్ పటేల్ (13 బంతుల్లో 15), ట్రిస్టన్ స్టబ్స్ (18 బంతుల్లో 5 ఫోర్లు,1 సిక్స్ సాయంతో 34 పరుగులు), విప్రాజ్ నిగమ్ (12) పరుగులు చేశారు. దీంతో ఢిల్లీ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 162 రన్స్ చేసింది.ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 3/33 టెర్రిఫిక్ బౌలింగ్ చేశాడు. జోష్ హెజిల్ వుడ్ 2/36 సూపర్ బౌలింగ్ చేశాడు. ప్రారంభంలో కాస్త ఎక్కువ పరుగులు సమర్పించుకున్నా, తర్వాత బాగా వికెట్లు తీశారు. యశ్ దయాల్, కృనాల్ పాండ్య తలో వికెట్ తీశారు.



## ట్రై సిరీస్‌లో భారత మహిళల జట్టు శుభారంభం

### శ్రీలంకపై 9 వికెట్ల తేడాతో భారత్ గెలుపు

ట్రై సిరీస్‌లో భారత మహిళల జట్టు శుభారంభం చేసింది. ఆదివారం శ్రీలంకతో జరిగిన మ్యాచ్ లో భారత్ 9 వికెట్ల తేడాతో నెగ్గింది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 39 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 38.1 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌట్ అవ్వగా, అనంతరం భారత్ 29.4 ఓవర్లలో 149-1 ఛేదించి నెగ్గింది. స్వల్ప ఛేదనలో ప్రతీకా రావల్ (50) హాఫ్



సెంచరీతో అదరగొట్టగా, స్మృతి మంధాన (43), హర్లీన్ డియోల్ (48) రాణించారు. ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక బ్యాటర్లు భారత బౌలర్ల ధాటికి నిలవలేకపోయారు. ఓపెనర్ హాసిని పెరెరా 30 పరుగులతో టార్ స్కోరర్ గా నిలిచింది. కవీషా దిల్హారి 25 పరుగులు చేయగా.. అనుష్క సంజీవని 22 పరుగులతో కాస్త పర్వాలేదనిపించారు. మిగతా వారంతా రాణించలేకపోయారు. టీమిండియా బౌలర్లలో ఆఫ్ స్పిన్నర్ స్నేహ్ రాణా 3 వికెట్లు పడగొట్టింది. దీప్తి శర్మ 2 వికెట్లు, నల్లపురెడ్డి చరణి 2 వికెట్లు, అరుంధతి ఒక వికెట్ తీశారు. భారత బౌలర్లు పరిస్థితులను పూర్తిగా ఉపయోగించుకున్నారు. శ్రీలంక బ్యాట్స్‌మెన్‌ను ఇక్కడి ఆర్.ప్రేమదాస స్టేడియంలో స్థిరపడనివ్వలేదు. 20 ఏళ్ల శ్రీచరణి తన తొలి మ్యాచ్ లోనే ఆకట్టుకుంది. తన ఎనిమిది ఓవర్లలో కేవలం 26 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టింది. మీడియం పేస్ బౌలర్ కేశ్వీ సుదేశ్ గౌతమ్‌కి కూడా ఇది తొలి అంతర్జాతీయ మ్యాచ్. ఆమె ఒక్క వికెట్ కూడా తీయలేకపోయినప్పటికీ, ఆమె ఆర్థికంగా బౌలింగ్ చేసింది, ఎనిమిది ఓవర్లలో 28 పరుగులు ఇచ్చింది.

# కొనసాగుతోన్న ముంబయి జైత్రయాత్ర

## లఖ్‌నవూపై 54 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ

ముంబయి ఇండియన్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. వరుసగా ఐదో విజయం సాధించింది. సొంతగడ్డపై ఆదివారం లఖ్‌నవూతో జరిగిన మ్యాచ్ లో ముంబయి 54 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. ముంబయి నిర్దేశించిన 216 టార్గెట్ ఛేదనలో లఖ్ నవూ ఓవర్లన్నీ ఆడి 161 స్కోర్‌కే ఆలౌటైంది. బదోనీ (35), మిచెల్ (34) పోరాడారు. ముంబయి బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా 4 వికెట్లతో సత్తా చాటాడు. ట్రెంట్ బౌల్ట్ 3,విల్ జాక్స్ 2, బాష్ 1 వికెట్లు దక్కించుకున్నారు. భారీ లక్ష్య ఛేదనలో లఖ్‌నవూకు ఆరంభంలోనే తొలి దెబ్బ తగిలింది. ఓపెనర్ మర్‌క్రమ్ (9)ను బుమ్రా పెవిలియన్ చేర్చాడు. మార్ష్‌తో పూరన్ (27) కాసేపు మెరుపులు మెరిపించాడు. ఏడో ఓవర్లో జాక్స్ పూరన్, పంత్ (4)ను ఔట్ చేసి ముంబయికి బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత వచ్చిన బదోనీ (35), డేవి మిల్లర్ (24) ఆశలు రేకెత్తించారు. కానీ బదోనీని బౌల్ట్, మిల్లర్‌ను బుమ్రా పెవిలియన్ చేర్చి ముంబయి విజయాన్ని దాదాపు కన్ఫార్మ్ చేశారు.కాగా ప్రస్తుత సీజన్‌లో ముంబయికిది ఆరో విజయం. మొత్తం 12 పాయింట్లతో పట్టికలో ముంబయి రెండో స్థానంలోకి దూసుకెళ్లింది. మరోవైపు లఖ్‌లవూ 10 పాయింట్లతో ఆరో ప్లేస్‌లో కొనసాగుతోంది.అంతకుముందు బ్యాటింగ్ చేసిన ముంబయి ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది. రోహిత్ శర్మ (12) వేగంగా ఆడే క్రమంలో ఔటయ్యాడు. విల్ జాక్స్ (29)ను ప్రిన్ పెవిలియన్ చేర్చాడు. ఓపెనర్ ర్యాన్ రికెల్‌టన్ (32 బంతుల్లో 58బీ 6 ఫోర్లు, 4 సిక్స్‌లు), సూర్యకుమార్ యాదవ్ (28 బంతుల్లో 54బీ 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలతో మెరిశారు. ఇర ఎదుర్కొన్న తొలి రెండు బంతులనే సిక్స్‌లుగా మలిచి, మంచి ఊపుమీద కనిపించిన రోహిత్ శర్మ ఐదో బంతికే పెవిలియన్ చేరాడు. 5 బంతుల్లో 12 పరుగులు చేసి త్వరగానే క్రీజును వదిలాడు. విల్ జాక్స్ (21 బంతుల్లో 29బీ 3 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించే ప్రదర్శన చేశాడు. తిలక్ వర్మ (6), హార్దిక్ పాండ్య (5) నిరాశపరిచారు. ఆఖర్లో నమన్ ధీర్ (11 బంతుల్లో 25బి), కోర్బిన్ బాష్ (10 బంతుల్లో 20) కాస్త మెరుపులు మెరిపించారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో 215 పరుగులు చేసింది ముంబై. లక్నో బౌలర్లలో మయాంక్ యాదవ్ 2, అవేశ్ ఖాన్ 2, దిగ్వేశ్ సింగ్ రాఠీ, ప్రిన్స్ యాదవ్, రవి బిష్ణోయ్ తలో వికెట్ దక్కించుకున్నారు. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరుకుంది ముంబై ఇండియన్స్. ప్లే ఆఫ్స్ రేసులో మరో అడుగు ముందుకేసింది. ఇప్పుడీ జట్టు ఖాతాలో 12 పాయింట్లు(10 మ్యాచులు) ఉన్నాయి. నెట్ రన్ రేట్ 0.889 ఉంది. కాబట్టి నెక్ట్స్ ఆడబోయే నాలుగు మ్యాచుల్లో కనీసం రెండు గెలిచినా ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించినట్టే.ఖ





## రూమర్స్ అనేవి చాలా సర్వసాధారణం

### నేనెప్పుడూ కలవని వ్యక్తితో రిలేషన్ షిప్ ఎలా?

### సారా టెండూల్కర్ తో రిలేషన్ షిప్ పై శుబ్ మన్

సినిమా ప్రపంచం తరహాలోనే క్రికెట్ ప్రపంచంలో కూడా రూమర్స్ అనేవి చాలా సర్వసాధారణమని చెప్పవచ్చు. ఫలానా క్రికెటర్ ఫలానా అమ్మాయితో డేటింగ్ చేస్తున్నాడని. ఫలానా సెలబ్రిటీ ని పెళ్లి చేసుకుంటున్నాడని, ఫలానా హీరోయిన్ తో కలిసి చట్టపట్టలేసుకొని తిరుగుతున్నాడని ఇలా వార్తలు రావడం సర్వసాధారణం. అందులోనూ ఎక్కువగా బ్యాచిలర్ యువ క్రీడాకారులకు ఈ బెడద మరీ ఎక్కువ అని చెప్పవచ్చు. టీమిండియాలో ఇటీవల చక్కగా స్థిరంగా రాణిస్తున్న శుభ మాన్ గిల్ తన ప్రమేయం లేకుండానే అనేక పుకార్ల షికార్లు అయ్యేందుకు కారణమయ్యారు. ఏకంగా సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ తో శుభమాన్ గిల్ ప్రేమలో మునిగి తేలుతున్నాడని, వీరిద్దరూ త్వరలోనే పెళ్లి చేసుకుంటారని కూడా సోష మీడియాలో పుకార్ల రాయుళ్లు వార్తలు పుట్టిస్తున్నారు. గతంలో శుభమాన్ గిల్ సోషల్ మీడియా ఎకౌంట్లను సారా టెండూల ఫాలో అయ్యేదని, ఇటీవల ఆమె అతడిని అన్ ఫాలో చేసిందని వార్తలు సైతం వచ్చాయి. ఈ నేపథ్యంలో వీరిద్దర విడిపోయారని, ప్రేమ పక్షులు ఒకటి కాలేకపోయాయని ఇలా ఎవరికి తోచిన కథలు వాళ్ళు రాసుకుంటూ వెళ్ళిపోయారు. అయి తాజాగా శుభ మాన్ గిల్ స్పందిస్తూ తాను ఎవ్వరితో ప్రేమలో లేనని, గడచిన మూడేళ్లుగా సింగిల్ గానే ఉంటున్నాన పేర్కొన్నారు. శుభ్ మాన్ గిల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తన విషయంలో చాలా పుకార్లు వచ్చాయ ఈ సందర్భంగా పేర్కొన్నారు. తానెప్పుడూ కలవని వ్యక్తితో రిలేషన్ షిప్ లో ఉన్నానని చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉంద ఆయన పేర్కొన్నారు. కాగా సచిన్ కూతురు సారాతో గిల్ డేటింగ్ లో ఉన్నారనే ప్రచారం జోరుగా జరిగినట్లు గమనించవచ్చు. భమాన్ గిల్ ఐపీఎల్ లో గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్నాడు.



## ఇండియన్ ప్లేయర్లపై వివక్ష..

### రికీ పాంటింగ్ పై మనోజ్ తివారీ సంచలన కామెంట్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో ఇప్పటివరకు 9 మ్యాచ్‌లు ఆడిన పంజాబ్ కింగ్స్ జట్టు 5 విజయాలతో మొత్తం 11 పాయింట్లు సాధించింది. ఈ పాయింట్లతో, శ్రేయాస్ అయ్యర్ జట్టు ఐపీఎల్ పాయింట్ల పట్టికలో 4వ స్థానంలో ఉంది. అయితే పంజాబ్ కింగ్స్ ప్రధాన కోచ్ రికీ పాంటింగ్ భారత ఆటగాళ్లను విస్మరిస్తున్నారంటూ టీమిండియా మాజీ ఆటగాడు మనోజ్ తివారీ సంచలన కామెంట్స్ చేశాడు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో %ఖఖ=%తో జరిగిన మ్యాచ్‌లో, పాంటింగ్ ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లను విస్మరించి విదేశీ ఆటగాళ్లను బ్యాటింగ్‌కు పంపాడు. ఈ వ్యూహాల గురించి మనోజ్ తివారీ ప్రశ్నలు లేవనెత్తారు. 'ఇది ఇలాగే కొనసాగితే ఈ సీజన్‌లో కూడా పంజాబ్ కింగ్స్ జట్టు ట్రోఫీని ఎత్తే అవకాశం లేదు. ఎందుకంటే అది వారి వ్యూహంగా కనిపిస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో, వారు ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లకు బదులుగా పేలవమైన ఫామ్‌లో ఉన్న బ్యాటర్లను రంగంలోకి దించారు. ఫామ్‌లో ఉన్న బ్యాట్స్‌మెన్ నేహాల్ వాధేరా, శశాంక్ సింగ్‌లను బ్యాటింగ్‌కు పంపలేదు. బదులుగా, వారు తమ విదేశీ ఆటగాళ్లను విశ్వసించారు. దీన్ని బట్టి వారు భారత ఆటగాళ్లను నమ్మడం లేదని స్పష్టమవుతోంది. ఇలాగే కొనసాగితే పంజాబ్ కింగ్స్ టాప్ 2లో కనిపించినా టైటిల్ గెలవలేం' అని మనోజ్ తివారీ తెలిపాడు. కాగా కేకేఆర్ తో మ్యాచ లో రికీ పాంటింగ్ వ్యూహాన్ని మనోజ్ తివారీ తప్పు పట్టాడు. ఫామ్ లో లేని మ్యాక్స్ వెల్ కు పదే పదే అవకాశాలు ఇవ్వడం కొనసాగించడం పట్ల అసహనం వ్యక్తం చేశాడు. మాక్స్వెల్ నిరంతరం వైఫల్యాలు ఎదుర్కొంటున్నప్పటికీ అతనికి అవకాశం ఇవ్వడం, అదే సమయంలో భారత ఆటగాళ్లను విస్మరిస్తున్నారంటూ రికీపై ధ్వజమెత్తాడు . పాంటింగ్ తనకు కావలసిన ఆటగాళ్లతో వ్యూహరచన చేస్తే, పంజాబ్ కింగ్స్ మూల్యం చెల్లించుకుంటుంది. దీని అర్థం ట్రోఫీని గెలుచుకునే అవకాశాన్ని కోల్పోయే అవకాశం ఉందని మనోజ్ తివారీ హెచ్చరించారు.గ్లెన్ మాక్స్‌వెల్ 8 బంతుల్లో 7 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆ తర్వాత మార్కో జాన్సెన్‌ను కూడా రంగంలోకి దించారు. దీని తర్వాత జోష్ ఇంగ్లిస్ బ్యాటింగ్ కు వచ్చాడు. అయితే, మంచి ఫామ్‌లో ఉన్న నెహాల్ వాధేరా, శశాంక్ సింగ్‌లను బ్యాటింగ్‌కు దింపలేదు.

# ఘనంగా సూర్య 'రెట్రో' ప్రీ రిలీజ్ వేడుక

**'రెట్రో' చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నాను: విజయ్ దేవరకొండ**

**సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ లో వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్య కొత్త చిత్రం ప్రకటన**

కోలీవుడ్ స్టార్ సూర్య కథానాయకుడిగా కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'రెట్రో'. పూజా హెగ్డే కథానాయిక. సూర్య, జ్యోతిక నేతృత్వంలోని 2D ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రూపుదిద్దుకున్న ఈ చిత్రం, మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. తెలుగునాట ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తుండటం విశేషం. శనివారం సాయంత్రం హైదరాబాద్ లోని జేఆర్సీ కన్వెన్షన్ లో 'రెట్రో' ప్రీ రిలీజ్ వేడుక ఘనంగా జరిగింది. ప్రముఖ కథానాయకుడు విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ముఖ్య అతిథి, ప్రముఖ కథానాయకుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, "అందరికీ నమస్కారం. మీరందరూ బాగున్నారని అనుకుంటున్నాను. మీరందరూ బాగుండాలని కోరుకుంటున్నాను. సినిమా గురించి మాట్లాడేముందు.. ముందుగా పహల్గాం బాధితులకు నివాళులు.

చిత్ర కథానాయకుడు సూర్య అన్న మూవీ ప్రమోషన్ కోసం నేను ఇక్కడికి రావడం సంతోషంగా ఉంది. నేను గజిని సినిమా చూసి సూర్య అన్నతో ప్రేమలో పడిపోయాను. ఎవర్రా ఈయన, ఇంత బాగా నటిస్తున్నాడు అనుకొని.. సూర్య అన్న నటించిన మిగతా సినిమాలన్నీ చూశాను. సూర్య సన్నాఫ్ కృష్ణన్ నా మనసుకి బాగా నచ్చిన సినిమా. చంచల సాంగ్ చూసి భావోద్వేగానికి గురయ్యాను. ఆ పాట నాకెప్పటికీ ఓ మంచి జ్ఞాపకం. సూర్య అన్నను తెరమీద చూసి.. అసలు ఈ మనిషి బాడీ ఏంటి, యాక్టింగ్ ఏంటి, డ్యాన్స్ ఏంటి? ఒక్కసారైనా జీవితంలో కలవాలి అనుకున్నాను. అలాంటిది ఇప్పుడు ఆయనతో వేదిక పంచుకోవడం ఎప్పటికీ మరిచిపోలేను. నటుడిగా సూర్య అన్న అంటే నాకెంతో ఇష్టం. ఆయన సినిమాల ఎంపిక మిగతా నటుల్లో స్ఫూర్తి నింపేలా ఉంటుంది. విభిన్న జానర్స్ లో సినిమాలు చేస్తుంటారు. రెట్రోతో సూర్య అన్న మరో ఘన విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నాను. అగరం ఫౌండేషన్ ద్వారా సూర్య అన్న ఎందరో విద్యార్థులకు అండగా నిలబడుతున్నారు. ఆయన స్ఫూర్తితో నేను కూడా విద్యార్థులకు సాయం చేయాలి అనుకుంటున్నాను. మే 1న విడుదలవుతున్న రెట్రో సినిమాని అందరూ చూసి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను." అన్నారు.

చిత్ర కథానాయకుడు సూర్య మాట్లాడుతూ, "ముందుగా పహల్గాం బాధితులకు నివాళులు. రెట్రో వేడుకకు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మీరు నాపై కురిపిస్తున్న ప్రేమ ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది. కార్తీక్ సుబ్బరాజ్ గారి సినిమాలు ప్రత్యేకంగా ఉంటాయి. మేకింగ్ కొత్తగా ఉంటుంది. ఆయనతో కలిసి పని చేయడం సంతోషంగా ఉంది. రెట్రో ట్రైలర్ మీ అందరికీ నచ్చింది అనుకుంటున్నాను. సంతోష్ నారాయణన్ గారు అద్భుతమైన సంగీతం అందించారు. అలాగే తెలుగులో శ్యామ్ గారు బ్యూటిఫుల్ లిరిక్స్ రాశారు. ప్రకాష్ రాజ్ గారు, జోజు జార్జ్ గారు, జయరామ్ గారు, నాజర్ గారు లాంటి సీనియర్ నటులతో స్క్రీన్ షేర్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. పూజ హెగ్డే నాకంటే ఎక్కువగా సినిమాని ప్రమోట్ చేస్తోంది. మీరు ట్రైలర్ లో చూసిన ట్టుగానే.. లవ్, కామెడీ, యాక్షన్, ఇంటెన్సిటీ అన్నీ సినిమాలో ఉంటాయి. మే 1న విడుదలవుతున్న రెట్రో మీ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను. నాగవంశీ గారిది లక్కీ హ్యాండ్ అంటుంటారు. ఆయనతో చేతులు కలపడం సంతోషంగా ఉంది. నా తదుపరి చిత్రాన్ని నాగవంశీ గారి నిర్మాణంలో, వెంకీ అట్లూరి దర్శకత్వంలో చేస్తున్నాను. ఈ సందర్భంగా ఈ విషయాన్ని పంచుకోవడం ఆనందంగా ఉంది. మే 1న విడుదలవుతున్న నాని 'హిట్-3' కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నాను. విజయ్ నా సోదరుడు లాంటివాడు. విజయ్ జర్నీ చూస్తే నాకు గర్వంగా అనిపిస్తుంది. 'కింగ్ డమ్' సినిమా సక్సెస్ కావాలని



కోరుకుంటున్నాను. విజయ్ అగరం ఫౌండేషన్ గురించి మాట్లాడాడు. అయితే చిరంజీవి గారి బ్లడ్ బ్యాంక్ నా సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి అని చెప్పవచ్చు. మా అగరం ఫౌండేషన్ కి ఎందరో తెలుగువారు అండగా ఉన్నారు. నాకు ఇన్నేళ్ళుగా సపోర్ట్ గా నిలుస్తూ వస్తున్న నా అభిమాన సోదరులకు, సోదరీమణులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు." అన్నారు.

అతిథి, ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరి మాట్లాడుతూ, "ఇక్కడ చాలామంది సూర్య గారి అభిమానులున్నారు. వారిలో నేను కూడా ఉన్నాను. నా కాలేజ్ లైఫ్ లో సూర్య గారి సినిమా ఒక పాఠం లాంటిది. గజినీ సినిమా చూసి.. ఒక సినిమా ఇలా కూడా ఉంటుందా? ఒక నటుడు ఇంత కష్టపడతారా? అనుకున్నాను. నేను సినీ పరిశ్రమలోకి రావాలి అనుకుంటున్నప్పుడు చూసిన సినిమా అది. నాకెప్పుడూ ప్రత్యేకమైనదే. ఇక 'సూర్య సన్నాఫ్ కృష్ణన్' అయితే.. అది సినిమా కాదు, అదొక టెక్స్ట్ బుక్. ప్రేమలో ఎలా పడాలో నేర్పింది, విఫలమైతే దాని నుంచి ఎలా బయటపడాలో నేర్పింది, క్రమశిక్షణ కూడా నేర్పింది. సూర్య గారు ఎన్నో గొప్ప సినిమాలు చేశారు. ఆయన ప్రతి సినిమా నుంచి ఏదోకటి నేర్చుకున్నాము. ఇప్పుడు రెట్రోతో వస్తున్నారు. కార్తీక్ సుబ్బరాజ్ గారి మేకింగ్ కొత్తగా ఉంటుంది. ఇలాంటి ట్రైలర్ కట్ నేనెప్పుడూ చూడలేదు. సినిమా కూడా ఇదే స్థాయిలో ఉంటుందని భావిస్తున్నాను. సూర్య గారు, విజయ్ గారు బ్రదర్స్ లా ఉన్నారు. ఇద్దరూ మల్టీస్టారర్ చేస్తే బాగుంటుంది అనిపిస్తుంది. మే 1న విడుదలవుతున్న రెట్రో పెద్ద బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటూ, టీం అందరికీ ఆల్ ది బెస్ట్." అన్నారు.

ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "తెలుగులో రెట్రో సినిమాని విడుదల చేసే అవకాశమిచ్చిన సూర్య గారికి ధన్యవాదాలు. మిమ్మల్ని ఈ తరహా సినిమాలో చూడాలని తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంతో మీరు ఘన విజయాన్ని అందుకుంటారని ఆశిస్తున్నాను. ఈ వేడుకకు విచ్చేసిన విజయ్ దేవరకొండ గారికి, సోదరుడు వెంకీ అట్లూరికి థాంక్స్." అన్నారు.

చిత్ర సహ నిర్మాత కార్తికేయన్ సంతానం మాట్లాడుతూ, "2D ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ తో కలిసి ఈ సినిమా నిర్మాణంలో భాగం కావడం సంతోషంగా ఉంది. మా టీం అందరికీ ఈ సినిమా ప్రత్యేకమైనది. అందరం ఎంతో కష్టపడి పనిచేశాము. సూర్య గారు చాలా మంచి మనిషి. ఆయన నుంచి ఎన్నో గొప్ప విషయాలు నేర్చుకున్నాను. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విజయ్ దేవరకొండ గారికి, వెంకీ అట్లూరి గారికి ధన్యవాదాలు. ఈ సినిమాని తెలుగులో విడుదల చేస్తున్న సితార ఎంటర్టైన్మెంట్స్ నాగవంశీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు." అన్నారు.గీత రచయిత కాసర్ల శ్యామ్ మాట్లాడుతూ, "సూర్య గారికి తెలుగులో ఎందరో అభిమానులు ఉన్నారు. ఈ సినిమాలో ఉన్న ఆరు పాటలూ నేను రాయడం జరిగింది. కార్తీక్ సుబ్బరాజ్ గారితో నాకిది రెండో సినిమా. తమిళ నుంచి అనువాదం లాగా కాకుండా, పక్కా తెలుగు లాగా రాశారని ఎందరో సూర్య గారి అభిమానులు నాకు మెసేజ్ లు చేయడం సంతోషం కలిగించింది." అన్నారు.నటుడు కరుణాకరన్ మాట్లాడుతూ, "నేను ఎంతగానో అభిమానించే సూర్య గారి సినిమాలో నటించడం అనేది నా కల నిజమైనట్టుగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ గారికి కృతజ్ఞతలు." అన్నారు.



## సమంత నిర్మాణంలో మే 9న రాబోతోన్న 'శుభం' మూవీ ట్రైలర్ విడుదల

ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నటి–నిర్మాత సమంత నిర్మించిన తొలి చిత్రం 'శుభం'. ఈ చిత్రానికి ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఈ మూవీని మే 9న విడుదల చేయబోతోన్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, టీజర్ ఇలా అన్నీ కూడా ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశాయి. ఇక సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న తరుణంలో ఆదివారం (ఏప్రిల్ 27) నాడు శుభం చిత్రం నుంచి ట్రైలర్‌ను రిలీజ్ చేశారు.
శుభం ట్రైలర్‌ను గమనిస్తే.. ఊర్లోని మహిళలంతా కూడా సీరియల్‌ను చూస్తూ వింతగా ప్రవర్తిస్తుంటారు. దెయ్యం పట్టినట్టుగా మహిళలు ప్రవర్తిస్తుంటే.. వారి నుంచి తప్పించుకునేందుకు ఊర్లో పురుషులంతా కూడా అష్టకష్టాలు పడుతుంటారు. అలాంటి తరుణంలో మాతాజీగా సమంత స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చి ట్రైలర్ మీద మరింత ఇంట్రెస్ట్ కలిగించేలా చేశారు.శుభం ట్రైలర్‌ను చూస్తే ఈ చిత్రంలో హాస్యం, హర్రర్, ఉత్కంఠ, ఎమోషన్స్ ఇలా అన్ని రకాల అంశాల్ని జోడించినట్టుగా కనిపిస్తోంది. శుభం మే 9న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. వివేక్ సాగర్ బీజీఎం స్కోర్, క్లింటన్ సెరెజో సంగీతం ప్రధాన ఆకర్షణ కానుందని తెలుస్తోంది.

## 'టిఎస్ఆర్ మూవీ మేకర్స్' ప్రొడక్షన్ నెంబర్ 3: మొదటి షెడ్యూల్ ప్రారంభం

టిఎస్ఆర్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న ప్రొడక్షన్ నెంబర్ 3, ప్రేమ మరియు కుటుంబ బంధాలను అద్భుతంగా ఆవిష్కరించే ఒక హృదయస్పర్శి చిత్రంగా రూపొందుతోంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు నిర్మిస్తుండగా, దర్శకుడు ఆదినారాయణ పినిశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. హరికృష్ణ హీరోగా, భవ్య శ్రీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం, ప్రేక్షకులకు భావోద్వేగపు అనుభవాన్ని అందించనుంది.ఈ చిత్రం ప్రేమ, త్యాగం, మరియు కుటుంబ విలువల చుట్టూ తిరిగే కథాంశంతో రూపొందుతోంది. హరికృష్ణ మరియు భవ్య శ్రీ మధ్య సహజమైన కెమిస్ట్రీ, కథలోని భావోద్వేగాలను మరింత లోతుగా చూపిస్తుందని భావిస్తున్నారు. విపిన్ వి రాజ్ సినిమాటోగ్రఫీ దృశ్యాలు, గౌతమ్ రవిరామ్ సంగీతం, విజయ్ కందుకూరి సంభాషణలు పాత్రల భావాలను సహజంగా ఆవిష్కరించేలా ఉంటాయట. ఈ సినిమా కేవలం ప్రేమకథ మాత్రమే కాక, కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలు, వారి సవాళ్లు, మరియు విజయాలను కూడా హృదయానికి హత్తుకునేలా చిత్రికరించబడుతుంది. దర్శకుడు ఆదినారాయణ పినిశెట్టి కథనంలో సమతుల్యతను పాటిస్తూ, ప్రేమ మరియు కుటుంబ జోనర్‌లను సమర్థవంతంగా మేళవించారు.
దర్శకుడు ఆదినారాయణ పినిశెట్టి మాట్లాడుతూ : TSR మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రం ద్వారా తెలుగు సినిమా ప్రేమికులకు మరో విజయవంతమైన చిత్రాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. ఈ సినిమా కచ్చితంగా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని అంటున్నారు. గతంలో ఎన్నడూ చూడని ఒక వైవిధ్యమైన ప్రేమ కథని చూపించబోతున్నారు.గతంలో ఈ బ్యానర్ లో తికమక తాండ, కొబలి వంటి వైవిధ్యమైన సినిమాలు వచ్చాయి. ఎంతగానో ఆకట్టుకున్నాయి.కొబలి సినిమా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో బాగా ట్రెండ్ అయ్యింది. అలాంటిది ఈ బ్యానర్ లో ఇప్పుడు మరో అదిరిపోయే సినిమాగా ఈ సినిమా తెరకెక్కుతుంది.ప్రొడ్యూసర్ తిరుపతి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ : ఈ సినిమా కంటెంట్ బాగా నచ్చిందని ప్రొడ్యూసర్ TSR అన్నారు. కొత్త జోనర్ లో వైవిధ్యమైన లొకేషన్ లలో ఈ సినిమాని తెరకెక్కించి ఆడియన్స్ కి ఒక కొత్త అనుభూతి ఇస్తాం అని అన్నారు.

## ఘనంగా 'సూర్యాపేట్ జంక్షన్' మూవీ సక్సెస్ మీట్



ఈశ్వర్, నైనా సర్వర్ జంటగా యోగాలక్ష్మి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై అనీల్ కుమార్ కాట్రగడ్డ, ఎస్ శ్రీనివాసరావు నిర్మాణంలో, రాజేష్ నాదెండ్ల దర్శకత్వంలో తెరకెక్కిన 'సూర్యాపేట్ జంక్షన్' మూవీ ఈ నెల 25న థియేటర్ లలో విడుదలై హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని చిత్ర బృందం హైదరాబాద్‌లో ఘనంగా సక్సెస్ మీట్‌ను నిర్వహించింది.

ఈ సందర్భంగా హీరో ఈశ్వర్ మాట్లాడుతూ, "'సూర్యాపేట్ జంక్షన్'పై మీరు చూపించిన ప్రేమ, ఆదరణ మా హృదయాలను హత్తుకుంది. ప్రేక్షకుల స్పందన చూస్తుంటే సంతోషంగా ఉంది. పూర్తిగా పాజిటివ్ టాక్ ఉంది. నిన్నటి కంటే ఈ రోజు కలెక్షన్స్ పెరిగినందుకు ఆనందంగా ఉంది. మౌత్ టాక్ కూడా ప్రేక్షకులను థియేటర్ కు వెళ్లేలా చేస్తుంది. మా చిత్ర యూనిట్ ఈ విజయాన్ని సెలెబ్రేట్ చేసుకుంటున్నాం. మీ ఆశీర్వాదాలకు, సపోర్ట్ కు ధన్యవాదాలు," అన్నారు. హీరోయిన్ నైనా సర్వర్ మాట్లాడుతూ, "ప్రేక్షకులు 'సూర్యాపేట్ జంక్షన్' సినిమాను ఇంతగా ఆదరించడంలో మాకు ఎంతో ప్రోత్సాహం లభించింది. సినిమా సూపర్ హిట్ టాక్ చేసిన ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు," అని చెప్పారు.దర్శకుడు రాజేష్ నాదెండ్ల మాట్లాడుతూ, "మా సినిమా ద్వారా చెప్పాలనుకున్న సందేశాన్ని ప్రేక్షకులు అందరికీ చేరవేయడం చాలా ఆనందంగా ఉంది. మా ప్రయత్నాన్ని ఆదరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు," అన్నారు.నిర్మాతలు అనీల్ కుమార్ కాట్రగడ్డ, ఎస్. శ్రీనివాసరావులు మాట్లాడుతూ, "సినిమాను విజయవంతం చేసిన ప్రేక్షకులు, మీడియా, మా టీమ్‌కి మా హృదయపూర్వక ధన్యవాదాలు," అని పేర్కొన్నారు.చిత్ర యూనిట్ మొత్తం సినిమా విజయం పట్ల హర్షం వ్యక్తం చేసింది.a

## పది కాలాలు గుర్తుండే అచ్చమైన తెలుగు సినిమాను అందించాం.. 'సారంగపాణి జాతకం' సక్సెస్ మీట్‌లో దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ



సెన్సిబుల్ డైరెక్టర్ ఇంద్రగంటి మోహనకృష్ణ, నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ సక్సెస్ ఫుల్ కాంబోలో వచ్చిన మూడో చిత్రం 'సారంగపాణి జాతకం'. శ్రీదేవీ మూవీస్ బ్యానర్ మీద నిర్మించిన ఈ చిత్రంలో ప్రియదర్శి, రూపా కొడవయూర్ జంటగా నటించారు. ఏప్రిల్ 25న విడుదలైన ఈ సినిమాకి మంచి ఆదరణ లభిస్తోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ ఆదివారం (ఏప్రిల్ 27) నాడు 'ఫన్'టాస్టిక్ సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో

ఇంద్రగంటి మోహనకృష్ణ మాట్లాడుతూ .. 'శివలెంక కృష్ణ ప్రసాద్ గారితో నేను ఇది వరకు 'సమ్మోహనం', 'జెంటిల్ మెన్' చిత్రాలు చేశాను. ఇప్పుడు 'సారంగపాణి జాతకం' చేశాం. ఈ మూడు చిత్రాలు కూడా గొప్పవే. ప్రేక్షకులు పది కాలాల పాటు గుర్తుపెట్టుకునే సినిమాలు మా కాంబినేషన్‌లో వచ్చాయి. ఓ దర్శకుడిని ఇంతగా నమ్మి, స్వేచ్ఛనిచ్చే నిర్మాతలు ఇప్పుడు కరువవుతున్నారు. మేం ఈ చిత్రాన్ని ఎంతో ప్రేమించి చేశాం. ఇప్పుడు ఆడియెన్స్ ముందుకు వచ్చింది.. మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ఫ్యామిలీస్ ఇప్పుడిప్పుడే థియేటర్లకు వస్తున్నారు. ఈ సినిమాను బ్లాక్ బస్టర్ హిట్ చేయాలని కోరుకుంటున్నాను. ప్రియదర్శి ఈ సినిమాలో అద్భుతంగా నటించారు. నేను అనుకున్న దాని కంటే వెయ్యి రెట్లు ఎక్కువగా నటించారు. వైవా షార్ట్ ఫిల్మ్‌ను మా ఇంట్లో ఎప్పుడూ చూస్తూనే ఉంటాం. మంత్ ఆఫ్ మధు చూసిన తరువాత హర్షను మరింత వాడుకోవాలని అనుకున్నాను. హర్ష సత్తాను ఎంతో కొంత బయటకు తీసుకు వచ్చానని అనిపిస్తోంది. అశోక్ గారు చిన్న పాత్రే అయినా అద్భుతంగా నటించారు. నివిత కూడా చక్కగా నటించారు. రూపా అద్భుతమైన నటి. తెలుగు కళాకారిణిలో ఆమె ఓ గొప్ప నటిగా ఎదుగుతారు. వివేక్ సాగర్, మార్తాండ్ కే వెంకటేష్, విందా, ఆర్ట్ డైరెక్టర్ రవీందర్ అందరూ అద్భుతంగా పని చేశారు. రామజోగయ్య శాస్త్రి గారు నాలుగు అద్భుతమైన పాటలు రాశారు. ఈ చిత్రానికి నా సీక్రెట్ హీరో సురేష్. నా డైరెక్షన్ టీం ఎంతో అండగా నిలబడింది. అచ్చమైన తెలుగు నటులు నటించిన తెలుగు సినిమాను అందించాం. ఇది నా కెరీర్‌లో స్పెషల్ మూవీ కానుంది. ఈ చిత్రాన్ని తీసే క్రమంలో తోడ్పడిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ మూవీని ఇంతలా ఆదరిస్తున్న మీడియాకి, ఆడియెన్స్‌కి నా ధన్యవాదాలు' అని అన్నారు.

ప్రియదర్శి మాట్లాడుతూ .. ''సారంగపాణి జాతకం' సినిమాకు శనివారం నాడు సెలెబ్రిటీ షో వేశాం. ఆడియెన్స్, సెలెబ్రిటీలు అందరూ సినిమాను ఎంజాయ్ చేశారు. 'సారంగపాణి జాతకం' టీంతో పని చేయడం నా అదృష్టం. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన నా గురువు ఇంద్రగంటి మోహనకృష్ణ గారికి థాంక్స్. ఇలాంటి గొప్ప సినిమాలను గత 30 ఏళ్లు నిర్మిస్తూ ఉన్న నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ గారికి థాంక్స్. గొప్ప చిత్రాల లిస్ట్‌లో శివలెంక కృష్ణ ప్రసాద్ గారి పేరు.. ఆయన తీసిన సినిమాల పేర్లు ఉంటాయి.. అందులో ఎక్కడో చోట నా పేరు కూడా ఉంటుందని గర్వంగా ఉంది. పీజీ విందా గారు నన్ను అందంగా చూపించారు. నేను ఈ సినిమాలో బాగున్నానని మా అమ్మ కూడా కాంప్లిమెంట్ ఇచ్చారు. మార్తాండ్ కే వెంకటేష్ గారు మాకు ఎన్నో సలహాలు ఇచ్చారు. వివేక్ సాగర్ సంగీతం, రవిందర్ గారి ఆర్ట్ వర్క్ అద్భుతంగా ఉంది. కోట సురేష్ గారు ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. కాస్ట్యూమ్ డిజైనర్ రాజేష్, అశ్విన్ నన్ను చక్కగా చూపించారు. రామ జోగయ్య శాస్త్రి గారు మంచి పాటల్ని ఇచ్చారు. రూప అద్భుతంగా నటించారు. ఆమె చాలా గొప్ప నటి. ఆమె బాగుంది కాబట్టే.. నేను కూడా బాగున్నాను. వెన్నెల కిషోర్, వైవా హర్షలతో మళ్లీ కలిసి పని చేయాలని ఉంది. మా కోసం మళ్లీ సీక్వెల్ రాయండి (నవ్వుతూ). శ్రీనివాస్ అవసరాల అద్భుతమైన నటులు. ఆయన దర్శకత్వంలోనూ నటించాలని ఉంది. నరేష్ గారు, కల్పలత గారు, రూపా లక్ష్మి గారు, వడ్లమాని శ్రీనివాస్ గారు అద్భుతంగా నటించారు. మాకు అండగా నిలిచిన డైరెక్షన్ టీంకు థాంక్స్. సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్. మాకు ఇంతగా సపోర్ట్ చేసిన మీడియాకు థాంక్స్. కోర్ట్ తరువాత మళ్లీ అందమైన 'సారంగపాణి జాతకం' ఓ వరంలా దొరికింది. ఇంత చిత్రంతో రావడం ఆనందంగా ఉంది' అని అన్నారు.

నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ .. ''సారంగపాణి జాతకం' సినిమాను ఆదరిస్తున్న మీడియాకి, ప్రేక్షకులకు థాంక్స్. ఈ చిత్రాన్ని ఎంతో కష్టపడి, ఇష్టపడి చేశాం. సినిమాకు మంచి టాక్ వస్తోంది. ఫుల్ ఫాల్స్ కూడా పెరుగుతున్నాయి. ఈ సినిమాను థియేటర్లో ఎంజాయ్ చేస్తేనే బాగుంటుంది. ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కలిసి సినిమాను చూస్తే వచ్చే కిక్కు వేరేలా ఉంటుంది. పెద్ద పెద్ద నిర్మాణ సంస్థలు ముందుకు వచ్చి మా సినిమాను రిలీజ్ చేశాయి. నన్ను నమ్మి ముందుకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ చిత్రం మున్ముందు మరింత పెద్ద విజయాన్ని సాధిస్తుందని నమ్మకంగా ఉంది. ఇంద్రగంటి గారితో ఇది వరకు సమ్మోహనం, జెంటిల్ మెన్ తీసి సక్సెస్ కొట్టాను. ఇప్పుడు హాట్రిక్ హిట్‌గా 'సారంపాణి జాతకం' నిలిచింది. మా సినిమా టీజర్‌ను రిలీజ్ చేసిన విజయ్ దేవరకొండకి, ట్రైలర్ రిలీజ్ చేసిన నానికి, సినిమా విడుదల తర్వాత ఫోన్ చేసి అభినందించిన సాయి ధరమ్ తేజ్, శ్రీ విష్ణులకు థాంక్స్. ప్రతీ ఒక్కరూ ఈ సమ్మర్‌లో మా సినిమాను చూసి ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను. ' అని అన్నారు.

రూపా కొడవయూర్ మాట్లాడుతూ .. ''సారంగపాణి' చిత్రంలో అందరూ సీనియర్ యాక్టర్లే ఉన్నారు. ఇలాంటి వారందరితో కలిసి పని చేసే అదృష్టం నాకు వచ్చింది. ఇంద్రగంటి గారి డైరెక్షన్ అంటే నాకు చాలా ఇష్టం. నా కల నెరవేరినట్టుగా అనిపిస్తోంది. సెట్‌లో ఇంద్రగంటి గారు అందరినీ ఎంతో గౌరవంగా, ప్రేమగా చూసుకుంటారు. 'సారంగపాణి జాతకం' చిత్రానికి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. మైథిలీ పాత్రతో అందరూ కనెక్ట్ అవుతున్నారు. నాకెంతో సంతోషంగా ఉంది. విందా గారు చాలా కూలెస్ట్ కెమెరామెన్. దర్శితో నటించడం ఆనందంగా ఉంది. వెన్నెల కిషోర్ సర్, వైవా హర్ష గారి కామెడీని అందరూ ఎంజాయ్ చేస్తున్నారు. మా సినిమాను మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

శ్రీనివాస్ అవసరాల మాట్లాడుతూ .. 'ఇంద్రగంటి గారు మంచి రచయిత, దర్శకులు. చాలా రోజుల తరువాత అందరూ పగలబడి నవ్వుకుంటున్నారు. దర్శి ఆల్ రౌండర్ నటుడు. రూపా అద్భుతంగా నటించారు. వెన్నెల కిషోర్ స్క్రీన్ మీద కనిపిస్తే చాలు థియేటర్లో అరుపులే. హర్ష నటన అంటే నాకు చాలా ఇష్టం. విందా గారితో నేను ఎక్కువ సినిమాలు చేశాను. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన కృష్ణ ప్రసాద్ గారికి థాంక్స్. ఆయనతో నా జర్నీ మర్చిపోలేనిది' అని అన్నారు.

వెన్నెల కిషోర్ మాట్లాడుతూ .. ''సారంగపాణి జాతకం' చూసిన వారంతా ఫోన్‌లు, మెసెజ్‌లు చేస్తున్నారు. ఇంద్రగంటి గారితో పని చేయడం ఆనందంగా ఉంది. అసలు ఇంద్రగంటి గారితో పని చేస్తే చాలు.. రిజల్ట్‌తో పని అవసరం లేదు. దర్శికి మంచి జడ్జ్‌మెంట్ ఉంది. అప్పట్లో ఆమిర్ ఖాన్ గారికి ఇలాంటి జడ్జ్ మెంట్ ఉండేది. దర్శితో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. ఇంద్రగంటి గారి సినిమా అంటే కారెక్టర్ అడగకుండా చేసేయాలి.. దర్శి సినిమా అంటే డేట్స్ అడగకుండా చేసేయాలి. శివలెంక గారి సినిమా అంటే కళ్లు మూసుకుని చేసేయాలి' అని అన్నారు.

వైవా హర్ష మాట్లాడుతూ .. ''సారంగపాణి జాతకం'లో అందరూ అద్భుతంగా నటించారు. సెకండాఫ్‌లో నన్ను దించారు. ఇంద్రగంటి గారితో పని చేయడం మా అదృష్టం. ఈ చిత్రంతో నాకు వెన్నెల కిషోర్ అన్న ఎక్కువగా క్లోజ్ అయ్యారు. దర్శి, రూపా స్క్రీన్ పై చక్కగా కనిపించారు. దర్శి కంటిన్యూగా హిట్లు కొడుతూనే ఉన్నారు. కృష్ణ ప్రసాద్ గారి నుంచి ఇలాంటి ఇంకా మంచి చిత్రాలెన్నో రావాలి' అని అన్నారు.

కెమెరామెన్ పీజీ విందా మాట్లాడుతూ .. ''సారంగపాణి జాతకం' చిత్రానికి అంతా తెలుగు వాళ్లే నటించారు. నటీనటులు, సాంకేతిక బృందం ఇలా అందరూ తెలుగువాళ్లే. ఇందులో పద ప్రయోగం, హాస్య ప్రయోగం అన్నీ అద్భుతంగా ఉంటాయి. ప్రతీ సీన్, ప్రతీ డైలాగ్‌కు అందరూ ఎంజాయ్ చేస్తున్నారు. మాటలు అద్భుతంగా కుదిరాయి. ఈ మూవీని అందరూ తప్పకుండా చూడాలి. తెలుగు వాళ్లు కచ్చితంగా చూడాల్సిన చిత్రమిది. అందరూ చూసి హాయిగా నవ్వుకోండి' అని అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756